Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 20-5-43 No. 41

రష్యా-చైనాలకు ఎక్కువ సహాయము

ఆక్సిసు కేంద్రాలపై నిరంతర విమానదాడులు

యుద్ధకార్యక్రమము - అమెరికా కాంగ్రెసుసభలో చర్చిలు ప్రసంగం

వాషింగుటను, మే 19:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల కాంగ్రెసుసభల జాయింటు సమావేశంలో నేడు బ్రిటిషుప్రధానియైన చర్చిలు ఉపన్యసించుచూ ఇట్లు చెప్పిరి:-

అమెరికా, ఇంగ్లాండు, ఇతర మిత్రరాజ్యాలు అత్యంత సన్నిహితంగా భూమిమీదను, ఆకాశంలోను, సముద్రంమీదను ఏకీభవించి ఏకముఖంగా ప్రబలమైన శత్రువుతో అతిసాహసంగా పోరాడెను.

జపానువారు చేసిన ఘోరద్రోహమునకు అమెరికా శాసనసభ్యులు రోషావేశపూరితులయైయున్న కాలమందు బ్రిటిషువారు ఏకాకిగా శత్రువుతో పోరాడుచుండిరి. భవిష్యత్ప్రపంచశాంతి స్థిరంగా ఏర్పడవలెనంటే, అమెరికా ఇంగ్లాండులు ఎక్కువ సన్నిహితంగా ఏకీభవించి యుద్ధం చెయ్యడం చాలా అవసరమని అనుభవంవల్ల గ్రహించాను.

పసిఫిక్కు మహాసముద్ర ప్రాంతంలో మనకు చాలా అపజయములు ఆశాభంగములు కల్గినవి. బ్రిటిషు చరిత్రలో ఎన్నడూ కనివిని యెరుంగని గొప్ప దుర్యోగము సంభవించింది. కాని, యీ నష్టమున కంతకూ పరిహారం జరిగి తీరవలెను.

జపానును జయించడంలో అమెరికాకు ఎంతపట్టుదల ఉన్నదో ఇంగ్లాండుకుకూడా అంత పట్టుదలగానే ఉంది. అందుకు తగిన దివ్యమైన యుద్ధతంత్రం నిర్మాయించి మన శరీరంలో శక్తి ఉన్నంతవరకూ, మీరు మేము కలిసి జపానును సాధించాలి.

ఇండియా తూర్పు సరిహద్దులలో పెద్ద సేనలను, విమానబలమును, నౌకలను చేర్చియుంచినాము. ఇవన్నియు జపానును జయించుటకై వినియోగింపబడవలెను. ఈ ప్రాంతంలోనే యుద్ధం బాగాచేసి శత్రువును తరిమివేస్తే, చైనాకు పోయేరోడ్డు మన వశమై మనము చైనాకు ఎక్కువగా ఆయుధ సామగ్రులను సప్లయిచేసి చైనాకు సహాయము చేయగల్గుదుము. చైనాకు సహాయము ఎక్కువగా చేయుటవల్లనే శత్రువును జయించగలము.

ఇండియానుంచి ఫీల్డు మార్షలు వావెలుగారున్ను ఇతర సేనానులున్ను ఇప్పుడు అమెరికాకు వచ్చియున్నారు. ముందు సాగించవలసిన యుద్ధ కార్యక్రమమును గూర్చి వారిచుట ముఖాముఖి చర్చించడం కోసం వచ్చారు. ఇండియాలో నేడు కాచుకొనియున్న బ్రహ్మాండమైన సేనకు ఒక్క ఉత్తరువు జారీచేస్తే చాలు. ఆసేన వెంటనే బర్మాలోని జపానుసేనల మీదికు దండెత్తి బర్మా-చైనారోడ్డును తిరిగి వశపరచుకోగలవు. ఇండియాకు యీశాన్యభాగంలో పర్వతాలు అరణ్యాలు ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల అక్కడ సాగించవలసిన యుద్ధం చాలా కష్టమైనది.

జర్మనీ ఓడితే జపాను అధోగతి పాలవుతుంది

1942 సం॥లో రూజువెల్టుగారితోను ఆయన సలహాదారులతోను నేను మాట్లాడినప్పుడు వారి కొకవిషయము స్పష్టముగా చెప్పియుంటిని. జపానును ఓడిస్తే జర్మనీని ఓడించినట్లు కాదు. కాని, జర్మనీని ఓడిస్తే జపాను అధోగతిపాలవుతుంది. 1942 సం॥ జనవరిమాసంలో మేమిద్దరం నిర్ణయించుకొన్న బాధ్యతావిభజన ఏమిటంటే, పసిఫిక్కు మహాసముద్రంలో చేయవలసిన యుద్ధమునుచేసి జపానును ఓడించేబాధ్యతను ముఖ్యంగా అమెరికాప్రభుత్వం వహిస్తుంది. అట్లాంటికు, న్యూఫౌండులాండుకు సహాయం చేయవలసిన కార్యభారం అమెరికా వహించి పనిచ్చయించుకొన్నది. బ్రిటిషువారు అట్లాంటికుకు సముద్రప్రాంత యుద్ధ కార్యభారమును వహించుటకు ఒప్పుకొన్నారు. ఈ విధంగా కార్యభారమును విభజించుకోవడం సహజంగానే ఉంది.

అట్లాంటికులో నౌకానష్టాలు

అమెరికనువర్తకనౌవలనష్టానికి రెట్టింపు నష్టమును మేము భరించాము. కాని గత 6 మాసములలోను అమెరికాలో అపారమైన నూతన నౌకానిర్మాణం జరిగింది. ముంచబడిన నౌవలకు మించినవి నిర్మించబడినవి. కాబట్టి మున్ముందు ఉభయ రాజ్యాలవారి నౌకానిర్మాణం అంతకంతకు మరింత హెచ్చి ఉత్తరోత్తర మిత్రమండలి యుద్ధసామర్థ్యమును వృద్ధి పొందించగలవు

శత్రుజలాంతర్గాములను మనము గత 3 మాసాలలోను ఎక్కువగా నిర్మూలించితిమి. ముఖ్యంగా గత 3 వారాలలోను ఇంకా ఎక్కువగా నిర్మూలించితిమి. అయితే, అట్లాంటికుక్కు సముద్రంలో తిరుగుచున్న శత్రుజలాంతర్గాముల సంఖ్యకూడా యిటీవల హెచ్చింది. అందువల్లనే ఎక్కువ జలాంతర్గాములను మనము ముంచగల్గుట కూడా సంభవించింది. కాని, యీ జలాంతర్గాములను ధ్వంసంచేయుటకు మనము ప్రయోగించుచున్న నూతన సాధనోపాయములవల్లనే ఎక్కువగా యీజలాంతర్గాములను ముంచగల్గుచున్నాము. అయినప్పటికీ, జలాంతర్గాములవల్ల కలుగుచున్న అపాయ మింకను ఎక్కువగానే ఉంది.

నిర్మూలించబడిన నౌవలకంటె నిర్మించబడిన నౌవలన్ను పరిమితి హెచ్చుగా ఉంటున్నది. ఈ నౌకాపరిమితి వ్యత్యాసమే మన విజయచిహ్నము.

నిరంతర విమానదాడులు

జర్మనీ మీద నిరంతర దారుణవిమానదాడులను జరుపుచున్నాము. బ్రిటిషు విమానాలు, అమెరికా విమానాలు కలిసి యీపని చేయుచున్నవి. విమానబలంలో జర్మనీయున్నూ జపానున్నూ మనకు అధిక సంఖ్యాబలము కలదనే గర్వాతిశయం చేత చిన్న రాజ్యాలమీద విజృంభించినవి. కాని ఇప్పుడు మిత్రరాజ్యాలు తమకు విమానబలంలో సంఖ్యాధిక్యత కలదని ఋజువుచేయుచున్నవి. అక్షరాజ్యాల విమానసంఖ్యాబలం మనకంటె తక్కువగుచుండుటయే అక్షరాజ్యాల దుర్బలస్థితి యగుచున్నది. విమాన యుద్ధం యెంత యెక్కువగా జరిగితే మనకు అంత మంచిది. ఎందువల్లనగా మనకు నష్టమైన విమానాలను తిరిగి శీఘ్రంగా భర్తీచేసికోగలము. శత్రువు ఆ ప్రకారంగా చెయ్యలేడు. కాని మన విమానాశ్రయాలు కూడా ఎక్కువగా వృద్ధికావాలి. ఆ విమానాశ్రయాలలో ఉండవలసిన నైమానిక ఇంజనీర్లు వగైరా సిబ్బందీ సమృద్ధిగా ఉండాలి. ఈ సామర్థ్యంకూడా మనకు త్వరలోనే కలుగగలదు.

విమానదాడులవల్లనే శత్రువును లొంగదీయుట

కేవలం విమానబలంవల్లనే జర్మనీనిగాని, ఇటలీనిగాని లొంగదీయగలమనే విషయం ఆలోచించవలసియున్నది. విమానదాడులవల్ల మనకు జర్మనీ కలుగజేయుచున్న నష్టము చాలా ఎక్కువైనది. జర్మనీలోని రూరుపరగణాలో యుద్ధానికి కావలసిన సామగ్రులను తయారుచేసే ఫ్యాక్టరీలు జర్మనీకి కలవు. మొన్ననే రెండు ఆనకట్టలు అచ్చట బ్రద్దలుకొట్టబడెను. ఈ ఆనకట్టవద్ద ఉండే జలాశయములవల్లనే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుచున్నది. ఈ విద్యుచ్ఛక్తివల్లనే అచటి ఫ్యాక్టరీలన్నియు తిరుగుచున్నవి. ఆ ఫ్యాక్టరీలలోనే యుద్ధసాధనములు తయారుచేయబడుచున్నవి. జర్మనీలోగాని, జర్మనీ ఆక్రమణములోనున్న రాజ్యాలలోగాని యుద్ధసాధనోత్పత్తి జరుగకుండా అచటి యంత్రాగారములను ధ్వంసం చేయడమే మన సంకల్పం. మన కర్తవ్యం. (సభలో హర్షధ్వనులు) ఈ విధంగాచేస్తే ఇటలీలోని ప్రజలన్నూ, జర్మనీలోని ప్రజలున్నూ తమ ప్రభుత్వముల మీదనే తిరుగుబాటు చేస్తారు.

మనము జర్మనీమీద యీ విమానదాడులను సాగించుచుండుటవల్ల చాలా జర్మను విమానాలు మన విమానములను ఎదుర్కొనుటకై రప్పింపబడుచున్నవి. యుద్ధరంగములలో ఉన్న జర్మను విమానాలు రప్పింపబడుచున్నవి. మన విమానములను ప్రతిఘటించుటకు లక్షలకొలది విమానమ్ము ఫిరంగులను జర్మను ఫ్యాక్టరీలలో తయారుచేసి అనేక ప్రాంతాలలో జర్మనులు హాజరుపరచవలసివస్తోంది.

జపానుమీదకూడా విమానదాడులు

జపానుదేశంమీద కూడా ఇదే విధంగా విమానదాడులను జరుపవలసియున్నది.

(4 పేజి చూడుడు)

భారతదేశానికి వెళ్లక్రిప్సు సంసిద్ధత

సర్ లూమ్లి వైస్రాయిగ నియమింపబడునా?

లండను, మే 18:—

సర్ స్టాఫర్డుక్రిప్సు మరల భారతదేశము వెళ్లనిచ్ఛగించుచున్నట్లు తెలియుచున్నది.

క్రొత్త రాజప్రతినిధి

సర్ రోజర్ లూమ్లీగారు భారతదేశము నుండి వచ్చినది లగాయతు రాజప్రతినిధి యగుటకొయనకు గల అవకాశములను గూర్చి వైట్‌హాలు బృందములవారు ఊహలు గావించుచున్నారు. భారతదేశస్థితిగతులను బాగుగా నెరింగిన లూమ్లీ వంటివాడు రాజప్రతినిధిగా నుండవలెనని వారు తలచుచున్నారు.

మాంచెస్టరు గార్డియను ఢిల్లీ విలేఖరి ప్రణాళిక

భారతదేశమునం దేర్పడిన అవష్టంభనమును తొలగించుటకై మాంచెస్టరు గార్డియనుపత్రిక ఢిల్లీవిలేఖరి 7 విషయములకల ఒక ప్రణాళికను సూచించెను. ఈ ప్రణాళిక అందరికిని అంగీకారముగా నుండునని ఆతని ఉద్దేశ్యము. కాని ఈ ప్రణాళిక చాలా అస్పష్టముగా నున్నదనియు, దానిని స్పష్టీకరించుటవసరమనియు రాజ్యాంగ విషయములలో ప్రామాణికులుగా తలపబడువారు చెప్పుచున్నారు. భారతనాయకులే సమష్టిగా నిశ్చితమగు ఒక ప్రణాళికను సూచించుచో, దానికి అనుకూలముగా ఈ దేశములోను అమెరికాలోను చర్చలు జరుగుట కవకాశముందునని వారనుచున్నారు. (ప్రత్యేకవిలేఖరి)

ఆహార సమస్య

వివిధదేశ ప్రతినిధుల సమావేశము

హాట్ స్ప్రింగ్స్ (వర్జినియా), మే 19:—

ఆహారసమస్యగురించి చర్చించుటకు గాను వివిధదేశముల ప్రతినిధులు అమెరికా సంయుక్తరాష్ట్రములలో హాట్‌స్ప్రింగ్సులో సమావేశమైరి. సమావేశాధ్యక్షులగు మార్విను జోన్సుగారిట్లు ప్రసంగించిరి:—

"ఆహారవిషయమై చర్చ చాలా ముఖ్యము. యుద్ధానంతరము దేశములకు స్వాతంత్ర్యము సమకూరినను తిండిలేకపోయిన ఏమిప్రయోజనము? ప్రపంచములో వివిధభాగములనుండి ప్రతినిధులు (శత్రుదేశములవారు తప్ప) హాజరగుటనుబట్టి ఈ సమస్యయొక్క అపారప్రాముఖ్యము బాగా అవగతమైనదని చెప్పవచ్చును."

ఆహారసభకు గంగూలిగారి నివేదిక

యుద్ధానంతరము ఆహారపదార్థముల ఉత్పత్తి నెట్లు హెచ్చింపవలెనో, ఉత్పత్తియైన ఆహారము నెట్లు వినియోగింపవలెనో విచారించుటకు నేడు మంగళవారము 40 దేశముల ప్రతినిధులు అమెరికా సం॥ రా॥లలో సమావేశమగుచున్నారు. భారతదేశమునందలి ఆహారసమస్యలవిషయమై గంగూలీగారు తయారుచేసిన నివేదిక సభవారికి సమర్పింపబడును. ప్రస్తుతము భారతదేశమునం దేర్పడిన ఇబ్బందుల నెట్లు యెదుర్కొనవలెనో, యుద్ధానంతర మేర్పడు సమస్యల నెట్లు యెదుర్కొనవలెనో గంగూలీగారు తన నివేదికలో విశదము గావించియున్నారు. ఈ నివేదికచాలమంది ప్రతినిధులకండ్లు తెరచునదిగా నుండునని తలపబడుచున్నది.

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మే 19:—

"వైనాలో హునానాను రాష్ట్రంలో ఒక అమెరికను విమానాశ్రయముపైకి జపాను విమానములు వస్తేను గాని వాటిలో 9 కూల్చబడినవి. మరి 10 నాశనమైయుండును" అని స్టిల్‌వెల్‌గారి కార్యాలయమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

అంతర్జాతీయ చలామణి

జ కీన్సు ప్రభువు వివరణ

లండను, మే 19:—

తాను తయారుచేసిన 'అంతర్జాతీయ చెలామణి విధానమును' నేడు ప్రభువుల సభలో కీన్సు ప్రభువు వివరించి చెప్పెను. సభాసదులు అత్యంత సావధానముగా కీన్సుగారి ఉపన్యాసమును వినిరి.

ప్లాను ముఖ్యోద్దేశ్యము

కీన్సు ప్రభువు యిట్లు చెప్పెను:—

ప్లాను త్వరగానే ప్రచురింపబడెను. కాని దానిని తయారు చేయుటకు చాలకాలము పట్టెను. (రెండు సంవత్సరములపాటు ఆలోచించి కీన్సుగారు ప్లాను తయారుచేసిరని తెలియుచున్నది) ఒక దేశమునకు అమ్ము పరుకులవలన ఆర్జింపబడిన ద్రవ్యమును మరే దేశముండైనను ఖర్చుపెట్టు నవకాశము కలిగించుట నాప్లాను ఉద్దేశ్యము. అనగా ప్రపంచమంతట వర్తక వ్యాపారములకు చెల్లుబడియగు చెలామణి పద్ధతినేర్పరుచుట ప్లాను ఉద్దేశ్యము. అన్ని దేశములకు, ముఖ్యముగా బ్రిటనుకు ఇది అవసరము. ఈ క్రొత్త అంతర్జాతీయ ద్రవ్యముయొక్క సప్లయి అంతర్జాతీయ వాణిజ్యపరిమితికి అనుగుణముగా నుండవలెను. బంగారు మానమును తొలగించుట అవసరముకాదు. బంగారు మానమునకు తోడు మరి కొన్ని మానములు గూడనున్న చాలును. 'బాంకర్' 'యూనిటాస్' అను పేరులు యెంతమాత్రము బాగుగా లేవు. చర్చిలు, రూజువెల్టుగారలకు యింతకంటె మంచిపేర్లు దొరుకుట కష్టము కాదు.

దాచుటవల్ల అనర్థములు

ఒక దేశములో ద్రవ్యము దాచుచో యితర దేశములలో నిరుద్యోగ మేర్పడును. నా ప్లాను పెట్టుబడి పెట్టు దేశములకు అనుకూలముగా నున్నదని అంగీకరింతును. అది యెట్టులున్నను, బంగారమును కూడ పెట్టుటవలన కలుగు హాని కంటె 'బాంకరును' దాచుట వల్ల కలుగు హాని తక్కువగా నుండును. ఈ కారణము చేత బాంకరును దాచుట అంత ఆకర్షణీయము కాదు. 'బాంకరు'ను దాచుచో ప్రపంచమున కంతటికిని వెల్లడియగును.

ప్రాతవద్ధతికి బ్రిటను మరలదు

సరళముగా వ్యవహారము జరుగుటకు వీలొస్తుందని ప్రాతిబంగారు ప్రమాణమునకు గాని, మార్పుటకు వీలులేని మారకపుపద్ధతులు అమలులో నుండుటచేత, ఇతరదేశ పరిస్థితులమూలకంగా ఈదేశాభివృద్ధికి ఆటంకముకలుగు మరెట్టి పద్ధతులకుగాని బ్రిటను మరలదు. ఐనను, అవసరమయినప్పుడును, ఒడంబడికద్వారాను మారకపురేట్లు మార్పబడును.

మారకపు కంట్రోలు

మారకపు కంట్రోలువిషయమున, ప్రస్తుత వ్యవహారములవల్ల లభించు లాభములను యెక్కడికిబట్టిన నక్కడికి పంపుస్వాతంత్ర్యము బ్రిటిషుప్లానుద్వారా చేకూరుచున్నది. ఐనను, యితర దేశములపంపు పెట్టుబడిధనమును కంట్రోలు చేయుటకు, చేయకపోవుటకు ప్రతి దేశమునకు స్వాతంత్ర్యముండును. బ్రిటనకు మాత్రము యిట్టి కంట్రోలు అవసరము. ఇట్టికంట్రోలు లేకపోయినచో దేశమువందలి పద్దేరేటుపై బ్రిటనుకు కంట్రోలు తొలగిపోవును. పద్దేరేటుపై బ్రిటనుకు కంట్రోలుండుట అత్యవసరము. ఈ కంట్రోలువలన శాంతిసమయములో తేపాలాశాఖవారి పరిశీలన యవసరముండదు.

అమెరికా పాడిఆవు కాదు

ఈ ప్లానువిషయమై అమెరికాయందు దుదయించిన దురభిప్రాయమును తొలగించుటవసరము. ఈ ప్లానుమూలకముగా అమెరికా ప్రపంచముయొక్క పాడిఆవు కాదు. అమెరికావారు మరొకవిధముగా ఉపయోగింపదలచు బక్కడాలరునైనను పెట్టుబడి పెట్టవలెనని ఈప్లాను కోరుటలేదు. ఇది కేవలము వేదాంతముకాదు, వ్యవహారసరళి ఋణదాతలకును, ఋణగ్రస్తులకును గూడ యిదిలాభము. తాను దిగుమతిచేసికొను వస్తువులకంటె, యెప్పుడు అమెరికా యెక్కువ వస్తువులను ఎగుమతిచేయునని ఊహించుట అమెరికాలో యెప్పుడు వ్యాపారమాంద్య ముండునని యంగీకరించుట యగును. ఎందువల్లనగా, అమెరికాలో వ్యాపారము చురుకుగా జరుగునప్పుడు, అమెరికా యెప్పుడు యెక్కువ వస్తువులను దిగుమతి చేసికొనుచుండును గాని ఎగుమతి చేయదు.

అమెరికను ప్లాను

అమెరికా ఖజానాశాఖమంత్రి మార్గెంథాగారికిని, ఆయన సహాయకుడు వైట్‌గారికిని ప్రపంచ ప్రజలు కృతజ్ఞులై యుండదగుదురు. కొందరు విమర్శకులు బ్రిటిషు, అమెరికను ప్లానులకుగల భేదమును గోరంతలు కొండంతలుచేసిరి. మార్గెంథాగారి ప్లాను ప్రాతబుట్టలో క్రొత్త సారాయిపోసినట్లుగా నగుపడును. కాని సారాయి మాత్రము కొత్తదే.

బ్రిటిషుప్లానులో వోటింగు అధికారము బ్రిటిషువారి లాభమునకు ఉద్దేశింపబడినది కాదు. ఇట్టి ఉద్దేశ్యము మనకెన్నడు లేదు. అమెరికావారి ప్లానును వివరించి చెప్పుచోనది బ్రిటనకు అంగీకారముగా నుండునని తలచుటకు బలీయమగు కారణములుకలవు కాని 100 కి 90 వంతులు మెజారిటీయుండవలెనని అమెరికాకోరుట సమంజసముగానగపడదు. అమెరికావారి ప్లాను ద్వారా వివిధ దేశముల జాతీయ స్వాతంత్ర్యము చాల తగ్గిపోవును. బ్రిటిషు ప్లానుద్వారా అంతగా తగ్గిపోదు. రెండు ప్లానులను సమేళనము చేయుట సాధ్యమనుట నిస్సంశయము. స్వలాభోద్దేశం రెండు ప్లానులలో లేదనియే చెప్పగలను. ఇందు విషయమై బాగుగా నాలోచించి పనులు చేయుచో ముందు తరముల వారి యిబ్బందులు చాలవరకు తగ్గిపోవును.

జర్మనీలో ఆనకట్టల విధ్వంసము

యూదుల ప్రోత్సాహమని జర్మనుల ఆరోపణ

స్టాకుహోం, మే 19:—

జర్మనీలో మోహినీఎడ్డను ఆనకట్టలను ధ్వంసము చేయవలెనని బ్రిటిషు వైమానికులకు పలహా యిచ్చినది యూదేననియు కాబట్టి జర్మనీలోగల యూదులపై తగిన రీతిగా కసితీర్చుకొనవలెననియు జర్మనుపత్రికలు ఘాటుగా వ్రాసినవి. ఆనకట్టలు బాంబుదెబ్బలకు కూలుటవల్ల ఎంత నష్టము కలిగెనన్న సంగతిని జర్మనీలోనున్న తటస్థదేశముల విలేఖరులు బయటపెట్టరాదని కఠినముగా ఉత్తరువు చేయబడెను.

జర్మను నౌకాస్థావరములపైదాడి

లండను, మే 20:—

నిన్న పగటిపూట అమెరికను బరువు బాంబర్ల ఒక బలమైన జట్టు జర్మను నౌకాస్థానరములను కీల్, హ్యాంబర్గులపై దాడి సలిపెను. వాతావరణం అననూలంగానుండి మంచి ఫలితములు చేకూరెను. ఆ రెండు లక్ష్యములలో పెద్దమంటలు లేచెను. మన విమానాలను ప్రతిఘటింపవచ్చిన కొన్ని శత్రువిమానాలు కూల్చబడెను.

ఆర్. ఏ. యఫ్. విమానాలు ఉత్తర ఫ్రాన్సుపై దాడిపడలేదు. బ్రిటిషుబాంబర్లు జర్మనీ ప్రాంతములమీద నిన్నరాత్రి దాడి జల్లినట్లు కూడా సూచనలు కలవు.

గ్రీసుపై సంరంభము

గ్రీసు దక్షిణతీరస్థాపైన బ్రిటిషు వైమానికులు బాంబులువేయగా ఒక శత్రునావ మునిగిపోయినది.

పాంటిలేరియాపై ఘోర విమానదాడి

శత్రునావలపై బాంబులు

లండను, మే 19:—

మిత్రమండలి ప్రకటన:—

"ట్యూనీసియానుండి బయలుదేరిన మిత్రవిమాన సమూహము సమీపమునున్న పాంటిలేరియాపైన తీవ్రమగు దాడిగావించెను. ఆ దీవిపై ఇంత తీవ్రమైనదాడి ఇంతవరకు జరిగియుండలేదు. రేవులోనున్న 6 శత్రునావలకు బాంబుదెబ్బలు తగిలెను. సిసిలీ పడమటిభాగమున ట్రాపానీపైకి వడలిన విమానములు అరు శత్రువిమానములను కూల్చెను.

గాలిటాదీవుల ఆక్రమణము

ట్యూనీసియాకు అతిసమీపమున నున్న గాలిటాదీవులను మిత్రసేనలు ఆక్రమించెను. ఫ్రెంచియుద్ధనౌక లిందుకు తోడ్పడెను.

రోమునై బాంబువేయకుండ నిషేధం లేదు

లండను, మే 19:—

ఇటలీ ముఖ్యపట్టణమగు రోమునై బాంబులువేయకుండ నుండుటకు బ్రిటిషుప్రభుత్వమెట్టి వాగ్దానమును చేయలేదు. ఎట్టి ఒడంబడికను కుదుర్చుకొని యుండలేదని విమానశాఖ సహాయామాత్యులగు బాల్ఫోర్‌గారు పార్లమెంటు కామన్సుసభలో తెలిపిరి.

నూరుకోట్ల పౌనుల ఋణము

లండను, మే 19:—

మరియొక వెయ్యి పౌనుల ఋణముకొరకు బ్రిటిషు ప్రభుత్వము ఒక శ్వేతపత్రమును ప్రకటించెను. ప్రస్తుత ఆర్థిక వత్సరములో ఋణ మడుగుట రేది రెండవసారి. శ్వేతపత్రమును పార్లమెంటులో ప్రవేశపెట్టుదురు.

జయించగలమనే నమ్మకం జర్మనీకి లేదు

స్టాకుహోం మే 18:—

(కేబులుద్వారా)

ప్రఖ్యాత అమెరికాపత్రిక రచయిత రేమాండు క్లపరుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

స్టాలిన్‌గ్రాడు అపజయంతో హిట్లరు జర్మనీలో చాలా అప్రతిష్ఠపాలయ్యాడు. దీనికి ట్యూనిస్ బిజార్టల ఓటమి తోడైంది. ఇంతమాత్రాన జర్మనీ కుంటుపడిపోతుందని ఎవ్వరూ అనరు. ఈ సాలు అఖరుకుగాని తప్పితే మళ్లీ నాలుచివరకుగాని జర్మనీ పాట్లు పూర్తిగ తెలిసివచ్చేలోజులు వస్తయ్యని విషయజ్ఞుల ఊహలై యున్నవి.

జర్మనీకి జనంవస్తూ పోతూ ఉన్నారు. ఆక్రమిత ప్రాంతాలనుండి రక్షణార్థులుతప్పించుకొని ప్రాణాలు దక్కించుకుంటున్నారు. జర్మనీని కూలద్రోయటానికి కుట్రలు పన్నేవాళ్లు పన్నుతూనే ఉన్నారు. వెంటనే ఇంగ్లండుపైకిమటుకు హిట్లరు దాడి సలపనని అక్కడినుంచి వచ్చినవారంటున్నారు. పైగా అంతేగూడా మిత్రరాజ్యాలు ఏ ప్రక్కన యెదురుస్తారనే అంచనాలు వేస్తున్నారు.

దాడినెదుర్కొనుటకు రక్షణఏర్పాటులు

ఐరోపాఖండంపైన దాడితప్పదని నిర్ధారణ చేసుకొని బాల్కన్, నార్వే, డెన్మార్కు ప్రాంతాల జర్మనుసేనానులు తగిన కట్టుదిట్టాలు చేసుకుంటున్నారు.

అమాంతంగా బ్రిటనుపైకి ప్రబలవిమానదాడి ఏం జరపరని ప్రజలు అడిగటంలేదు. విమానాలు అత్యల్పకాలానకు అవసరమని వాళ్లకు తెలుసు.

శత్రువులను పట్టుకోవాలంటే బ్రిటిషువారు తమ స్థావరాలను వదలిన 24 గంటలలో ముట్టడి లక్ష్యాల చేరగలిగి ఉండాలి. ఛానల్‌తీరము, నార్మండి, బ్రిటను ప్రాంతాలు శత్రువుల చూపుల్లో ఉన్నవని జర్మను లనుకుంటున్నారు వారి జోస్యాన్ని కాలమే ఋజువు పరచాలి.

స్టాలినులో సంధిచేసికొన ప్రయత్నం

మిత్రరాజ్యాలను సైనికశక్తిని అణగగొట్టి సంపూర్ణవిజయం సాధించడం సాధ్యంకానిపని అని జర్మనునాయకులు తెలుసుకున్నారు. అందువల్లనే యుద్ధం మొంకెత్తు వేయించాలని వాళ్లసంకల్పం. స్టాలినతో ప్రత్యేకంగా సంధి చేసుకోవాలనే ప్రబలసంరంభంగూడా బయలుదేరిన మాట నిజం. మేడే ప్రసంగంతో అట్లాంటిదేమం సాగదనీ, శత్రువు పాదాక్రాంతమైనపుడే తాము అస్త్రసన్యాసం చేస్తామని స్టాలిను ఖండితంగా చెప్పటంవల్ల ఇటా శాంతిసూచనలు హిట్లరుకు గోచరం కావడంలేదు.

రష్యాలో విజృంభణ ప్రయత్నం

అయితే రష్యాపై మమ్మరంగా ఈదఫా జర్మనీ దాడిచెడెలటానికి బ్రహ్మాండయత్నాలు సాగుతున్నవను వార్తలు లేకపోలేదు. అవి పూర్తిగా నమ్మదగినవి కావు. ఈ వేసవిలో ఇల్లాంటి ప్రయత్నాలు చెనకటికంటె ఎక్కువ సాగవు. రవ్వయనుసేనను నాశనం చెయ్యాలని జర్మనుదురాశ సాగేది కాదని వాళ్లే తెలుసుకున్నారు.

హిట్లరు తనసేనలో ఉత్తమోత్తములను పిలిచి జర్మనీతోపాటు ఆక్రమిత రాజ్యాలు తోడ్పడకపోతే ఓటమి తప్పదని హెచ్చరించాడు. విజయం మిత్రపక్షానికి క్రమంగా లభిస్తుంది. అయితే రానున్న పోరును తృణీకరించజనదు.

అట్లాంటీవిలో అమెరికాసేనలకలయిక

క్రమంగా ముందుకు సాగుచున్నవి

వాషింగ్టను, మే 20:—

అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి జపానుకు త్రోవదీయ అల్యూషియను దీవులలోని అట్టూదీవిలో, ఆగ్నేయభాగమునున్న అమెరికను సేనయు ఈశాన్యభాగమునున్న అమెరికనుసేనయు ఒకచోట కలసికొనినట్లును మరికొంతదూరము ముందుకు సాగినట్లును అమెరికా సంయుక్తరాష్ట్రనౌకాదళశాఖవారు ప్రకటనచేసిరి. జపానువారిదగ్గర పట్టుకొన్న విమాన విధ్వంసక ఫిరంగులను ఇప్పుడు అమెరికను లుపయోగించుచున్నారు.

ఇటలీరాజు

రాజ్యపరిత్యాగము చేయునా?

లండను, మే 19:—

ఇటలీరాజగు విక్టరుగారు రాజ్యమును పరిత్యజించి, ప్రిన్సు పీడ్‌మాంటు కొసంగను వదంతులు వ్యాపించియున్నవి. ఇటలీనుండి జర్మను అధికారులు ఉపసంహరింపబడుచున్నారు. మిత్రమండలి దండయాత్రెదుర్కొనుభారమును హిట్లరు మనులాసీపైబెట్టుచున్నాడు (ప్రత్యేకవిలేఖరి)

మాస్కో, మే 20:—

స్టాలినువద్దకురూజువెల్టు అధ్యక్షుడు పంపిన స్వంతదూత జోసఫ్ డేవిస్‌గారు నిన్న మాస్కో చేరారు. యం. స్టాలినునుండి వారు తిరిగి రూజువెల్టు అధ్యక్షునికి ఒక లేఖ బహుశా తీసుకొనిపోవుట తటస్థింపవచ్చునని పత్రికా ప్రతినిధులతో చెప్పిరి. డేవిస్‌గారి వాళ్ళ మాలటావుగారిని చూస్తారని ఎంచబడుచున్నది.

వేలం నోటీసులు

రణస్థలం తాలూకా రావాడ గ్రామములోని సుమారు యు. 163 ల కొలతలు 55 ట్లు బంజరుభూమి సానుహక్కు 24-5-43 తేదిని రణస్థలంలో మెట్టుసానుకు బహిరంగముగా వేలం చేయబడును.

కే. ఎన్. అనంత రామన్,
ఐ. సి. ఎస్., యెస్టేటు కలెక్టరు,
విజయనగరం యెస్టేటు, విజయనగరం.

వైదగాడి తాలూకా పోతిన మల్లయ్య పాలెం, మచిలీపట్నం, పరదేశిపాలెం గ్రామములలో సుమారు యు 1000 బంజరులోని సానుహక్కు, మెట్టుసానుకు 27-5-43 తేదిని, విశాఖపట్టణం తాలూకా కచేరిలో బహిరంగముగా వేలం చేయబడును. ఈ బంజరు మూడితోటకు చాల వుపయోగించును. కావలయు తస్సీలుకు యెస్టేటుకలెక్టరువారికి వ్రాయవలెను.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరంయెస్టేట
విజయనగరం.

మీటింగు నోటీసు

మద్రాసు రాష్ట్రము, రాజమండ్రిలో రిజిస్టర్డు ఆఫీసు కలిగియున్న ఆంధ్ర పేపరుమిల్సు కంపెనీ లిమిటెడ్ తాలూకు మొదటి తనఖా డిబెంచర్ హోల్డర్ల మీటింగు నోటీసు.

ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ లిమిటెడ్ వారిచే 1935 శెప్టెంబరు 20-వ తేదీ, కంపెనీవారి ట్రస్టుడీడు ప్రకారము జారీచేయబడిన మొదటి తనఖా డిబెంచర్లు కలిగియున్న వారందరికి యిందుమూలముగా తెలియజేయున దేమనగా, దిగువ విషయములను చర్చించి తీర్మానించుటకుగాను, 1943 మే 29-వ తేదీ ఉదయము 11 గంటలకు (స్టాండర్డుటైము) బొంబాయి, షెడ్డర్ రోడు, "వుడ్‌ల్యాండ్సు"లో సదరు డిబెంచర్ హోల్డర్ల మీటింగు జరుపబడును.

(1) ట్రస్టీ పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ కాంతిలాల్ నవల్‌చంద్ గారి స్థానే ఒక ట్రస్టీని యెన్నుకొనుట.

(2) 1943 సం॥ ఏప్రిల్ 1-వ తేదీ వరకు జరిగిన కంపెనీ పనియొక్క ఫలితములను గురించి, యేజంట్లు అయిన మెసర్సు ఖైయితాన్ ఆండ్ కంపెనీవారి నివేదికను అందుకొని చర్చించుట.

(3) కంపెనీ వాటాదారైన శ్రీ పైడి వెంకటనారాయణగారు రాజమండ్రి, జిల్లా కోర్టులో కంపెనీ పైనను, మొదటి తనఖా డిబెంచర్ల ట్రస్టీలతో సహా యితరుల పైనను తెచ్చిన ఓ. ఎస్. నెం. 10/1943 దావా విషయములో తీసికొనవలసిన చర్య గురించి విచారించుట.

(4) మొదటి తనఖా డిబెంచర్ హోల్డర్లకు సంబంధించినంతవరకు, ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ లిమిటెడ్ యొక్క పరిస్థితిని అనుసరించి డిబెంచర్ ట్రస్టీలచే మీటింగులో ప్రవేశపెట్టబడు రిపోర్టును విచారించుట

(5) మీటింగులో అవసరమని తోచిన యెడల, మీటింగుకు హాజరయిన యే డిబెంచరు హోల్డరు అయినను ప్రవేశపెట్ట కోరిన విషయములను విచారించుట.

డిబెంచర్లు కలిగినవారు, మీటింగువద్ద, తమ ఒరిజినల్ డిబెంచర్లను చూపగోరుచున్నాను. లేదా మీటింగు నాటికి వారు సదరు డిబెంచర్లు కలిగియున్నట్లు తృప్తికరమైన నిదర్శనము దాఖలుచేయగోరుచున్నాను

14-5-1943 బొంబాయి | నందూలాల్, ఎం. మెహతా, డిబెంచర్ ట్రస్టీ.

పొన్నూరు పాఠకులకు మనవి

పొన్నూరు, మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ వార పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ గవరి సూర్యనారాయణగారి స్థానే, మా తెనాలి న్యూస్ ఏజంటు గారైన శ్రీ మట్టిపంట వెంకటసుబ్బారావు గారికే 16-5-43 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

శగలకు రామబాణం

మనోహరి

ఎరుపు, తెలుపు, పసిమి, ముదురు అంటు శగరోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు వంటని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 7
టి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదవిద్యాలయం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ బ॥ ద్వితీయ
1943 సం॥ మే 21 శుక్రవారం
శ॥ వ్య రా 12-31 జ్యేష్ఠ రా 11-13 శేష వర్జ్యం ఉ 7-12 కు. వర్జ్యం.
బ॥ తృతీయ మే 22 శనివారం
శ॥ త్ర రా 10-19 మూల రా 9-49 వర్జ్యం ఉ 6-45 ల 8-15 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ బ॥ ప్రథమ
గురువారము

ఎవరు ముందు

అమెరికా శాసనసభలయందు గావించిన యుపన్యాసమున చర్చిల్ ప్రధాని, మిత్రమండలి యుద్ధవ్యూహమునకు సంబంధించిన ఏవరుల నేమాత్రము వెల్లడింపలేదు. కాని, ఆతడు వెలిపిన విషయముల బట్టి, మిత్రరాజ్యము లిపుడనుసరింపదలచిన యుద్ధకార్యక్రమమున ది జ్ఞాత్ర ముగ నూహించుకొనుట కష్టము గాదు. చర్చిలు ప్రధాని మొదటినుండియు ముందు ఐరోపాలో అక్షరాజ్యములను నిర్మూలించవలెననియు, విజయోత్సాహపూరితమగు మిత్రబలముల నపుడు దూరప్రాచ్యమున జపానుపైకి మరల్పవలెననియు చెలుపుచుండెను. అమెరికా ప్రజలలో కొందరికి ఈ అనుమానములకు కారణ మగుచున్నది. పశ్చిమ రంగములలో యుద్ధము ముగిసిన పిమ్మట బ్రిటను — రష్యాలు ఐరోపా వ్యవహారములలో నిమగ్నమై యుండు ననియు, అమెరికా మాత్రము పుడు ఒంటరిగ దూరప్రాచ్యము యుద్ధము సాగింపవలసివచ్చుననియు సెనెటరు వీలరుగా రిటీవల గావించినప్రకటన అమెరికాప్రజలసంశయముల బాగుగ వెల్లడించుచున్నది.

అమెరికా ప్రజలకు నిజముగ బట్టి అనుమానమున కవకాశము లేదు. దూరప్రాచ్యమున బర్మా మొదలగు బ్రిటిషు సామ్రాజ్య ప్రాంతములుగూడ జపానుచే ఆక్రమింపబడెను. వానిని తిరిగి స్వాధీనపరచుకొని తమసామ్రాజ్యమున చెక్కుచెదరకుండ నిలుపుకొనుటకు బ్రిటను ప్రయత్నించితీరును. అందుకు జపానుపై తుదివరకు బ్రిటను పోరాడక తప్పదు. అయినను అమెరికాప్రజ లా యనుమానముల వదలుట లేదు. చర్చిలుప్రధాని ఇపుడు "జపానుపై కఠోరమగు దీక్షతో సంగ్రామము సాగించుట అమెరికాకు ఎంత అవసరమో—బ్రిటనుకు అంత అవసరము కాదని ఎవరూ అనుకొనరాదు ... మా బొందిలో శక్తి యున్నంతవరకు మీ ప్రక్కన నిలచి దూరప్రాచ్యంలో శత్రువుతో పోరాడెదము." అని గావించిన వాగ్దానమువలన ఈ యనుమానములు చాలవరకు తొలగవచ్చును.

కాని జర్మనీని ముందు శిథిలమొనర్పవలెనను సిద్ధాంతమును మాత్రము చర్చిలు వదలలేదు. అమెరికాయందు గూడ అధికారులలో చాలమంది ఆతని అభిప్రాయముతో నేకీభవించుచునే యున్నారు. అయినను, ముందు జపానునే నిర్మూలించి, పిమ్మట ఐరోపాపై దృష్టిని కేంద్రీకరింపవలెనను వారు గూడ పలువురు లేకపోలేదు. అట్టివారిలో సెనెటరు చాప్లరు గారొకరు. "జపానును మొదట ఎదిర్చిన యెడల సంగ్రామము త్వరలో ముగియును. అటుల గాక జర్మనీని మొదట యెదిర్చినయెడల సంగ్రామము అన లెప్పటికిని గూడ ముగియకనే పోవచ్చును." అని వీరి భయము. "మొదటజర్మనీ శిథిలమైన యెడల జపాను సులభముగనే పడిపోవు" నను చర్చిలు సిద్ధాంతమున కిది పూర్తిగ విరుద్ధము.

ఈ సందర్భమున చాప్లర్ గారి అనుమానములు పూర్తిగ నిరాధారమైన వని చెప్పుటకు వీలులేదు. దూర ప్రాచ్యమున జపాను నోడించవలె ననిన యెడల చైనా సహాయ మవసరము. అదిలేనిది, బ్రిటను అమెరికను నౌకాదళములు కలసి యెత్తి వచ్చినను గూడ జపానును కదల్చుట కష్టసాధ్యము. ఈ విషయమును గుర్తించియే జపాను చైనా యం దిపుడు పెద్ద సేనలదింపి, చైనా సైనికశక్తిని శిథిలమొనర్చుటకు ప్రయత్నించుచున్నది ఆరు వత్సరములుగ, విశ్రాంతి యెరుగక పోరాడుచున్న చైనీయుల శక్తిగూడ క్షీణించుచున్న దనియు వెంటనే సహాయము రానియెడల చైనాకు గొప్ప విపత్తు సంభవింపగలదనియు చైనా అధికారులును, అచటి స్థితులను చూచివచ్చిన అమెరికనుప్రముఖులునుగూడ దెలుపుచున్నారు. ఇట్టిస్థితిలో, చర్చిలు ప్రధాని గూడ, దూరప్రాచ్యరంగమును పూర్తిగ విస్మరించుట ప్రమాదకరమని గమనించి "చైనాకు సహాయ మొనర్చుట" అమెరికా బ్రిటనుల "తక్షణ కర్తవ్యమ"ని అంగీకరింపవలసివచ్చినది. అయినను చైనాపై శత్రుల ఒత్తిడి తగ్గించుటకుగాను గైకొనుచర్యలు వేరు. చాప్లరు గోరునట్లు జపానును ముందు శిథిలమొనర్చుటకు అనుసరించు కార్యకలాపము వేరు. ఈ రెండిటికి సమన్వయ మొనర్చు యుద్ధవ్యూహమును నిర్ణయించు టే వాషింగ్టను సంప్రదింపుల కర్తవ్యం. అమెరికను అధికారులు వీరి రెండవ లక్ష్యముకొరకు ప్రయత్నించుచున్నారు. పసిఫిక్ రంగములో సముద్రపోరాటములు ఎక్కువగ అమెరికాసైనిక నౌకాబలములే సాగింపవలసియుండును. అమెరికను లీలక్ష్యముపై అపుడే కేంద్రీకరించుచున్నారు. అల్యూషియనులలో అట్టూదీవియందు సేనల దింపుట, అమెరికా ప్రారంభింపనున్న పెద్ద పోరాటములకు నాందివంటిది.

ఒక విషయమున మాత్రము బ్రిటను - అమెరికాలయందు సంపూర్ణ మగు ఏకీభావము గలదు ఐరోపారంగములయందును, దూరప్రాచ్యమునను గూడ వెంటనే ఇప్పటి వేడిమీదనే దెబ్బదీయవలసియున్నది. కాలహరణము వలన శత్రుబలము అధిక మగుటయె గాక మిత్రదేశములలో గూడ అనేక విభేదము లేర్పడవచ్చును. అందుచే చర్చిలు ప్రధాని త్వరితపడుటయందు బాశ్చర్యము లేదు. అయినను అన్నిరంగములకును సంబంధించిన సమష్టి యుద్ధకార్యక్రమమును నిర్ణయించుటకు రష్యా - చైనా ప్రభుత్వములతోగూడ సంప్రదించిననే గాని సాధ్యము గాదు. చర్చిలు ప్రధాని అట్టి సమావేశమును సూచించుట శుభసూచకము. కాని, ఈ యుద్ధకార్యక్రమము తోబాటు, విజయానంతర సమస్యల గురించి గూడ ఏకాభిప్రాయము నేర్పరుచుకొనవలసియున్నది. వీనిని ప్రస్తుతము పైకి జేవలదని చర్చిలుప్రధాని గోరెను. కాని అమెరికా ప్రజాభిప్రాయమందు కెంతవరకు సమ్మతించునో చూడవలసియున్నది.

రైల్వేకన్వెన్షను తమిళసభ

న్యూఢిల్లీ, మే 19:—

రైల్వేకన్వెన్షను తమిళ మే 28, 29 తేదులందు న్యూఢిల్లీలో సర్ ఎడ్వర్డు బెంథాల్ గారి అధ్యక్షతను సమావేశమగును.

రష్యాలో కొలది పోరాటము

లిసిచాన్స్క్ ప్రదేశమున జర్మనుఖిరంగుల విధ్వంసము

మాస్కో, మే 19:—

రష్యనుసకటన:—

"యూక్రేనులో లిసిచాన్స్క్ ప్రదేశములోనిజర్మనుఖిరంగుల స్థానములపై రష్యనుఫిరంగిగుండ్ల పరంపరలు ప్రేలెను. జర్మను ఫిరంగు లనేకము నాశనమైనవి.

కాకససులో క్యూబాను ప్రదేశమున క్యూబాను నదిని దాటుచున్న శత్రుసైనికుల బోట్లు నాలుగు ముంచివేయబడెను."

జర్మనుల తిరుగుదాడి

క్యూబానులో నవరాసిస్కుకు సమీపమున రష్యను లేర్పరచుకొన్న స్థావరములపై జర్మనులు బలమైన తిరుగుదాడి సాగించిరి. శత్రువు దగ్గరకు వచ్చునంతవరకు ఊరకుండి దగ్గరకు రాగానే సోవియటు ఫిరంగులు మోగెను. ఇంకొకచోటను ఇట్లే జరిగినది.

అమెరికా బొగ్గుగనులు

1800 మంది సమ్మెచేసిరి

మాంటిన్లో, మే 19:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల బొగ్గుగనుల కార్మికుల సంఘమున కధ్యక్షులు లూయీగారు మరి కొంత కాలము సమ్మె ఆపియుంచుటకు వాగ్దానము చేసిరి. కాని పెన్సిల్వేనియాకు సమీపమున నూడు బొగ్గుగనులలో కార్మికులు వెంటనే సమ్మెచేయుటకు నిశ్చయించిరి. రాత్రిజట్టువారు హాజరుకాలేదు.

సమ్మె పరిష్కారమునకు ఒడంబడికకుదిరినచో, అది ప్రభుత్వ నియమితమైన వార్ లేబర్ బోర్డువారి అనుమతి పొందిగాని అమలు జరుగకూడదని దేశీయాంగశాఖామాత్యులగు ఇక్కుగారు చెప్పుట ఈ కార్మికుల అసంతృప్తికి కారణమయ్యెను. యుద్ధసమయమున సమ్మెలు పరిష్కారము చేయుటకు ఈ వార్ లేబరు బోర్డును ప్రభుత్వము నియమించెను.

యుద్ధానంతరం ప్రపంచ ఆధిపత్యము

వాషింగటను, మే 18:—

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రముఖులగు నెండల్ విల్కీగారు ఇట్లు చెప్పిరి:—

"యుద్ధానంతరము ప్రపంచము యావత్తును తాము ఆధిపత్యము వహింపవచ్చునని బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు తలపరాదు. అట్టిది అసాధ్యము. నూతన ప్రపంచవ్యవస్థను నిర్మించుటలో రష్యాకు చైనాకు ఇతరరాజ్యములకు సమానమగు హక్కొకటి గలదు."

బర్మాపై విమానదాడులు

న్యూఢిల్లీ, మే 19:—

బర్మాలో ఒక బ్రిటిషు సైనిక గస్తీదళము జపాను సైనికుల జట్టును యెదుర్కొని 15 మందిని మట్టుపెట్టి మిగతవారిని మరలించెనని మిత్రమండలి సైనిక ప్రకటన తెలుపుచున్నది. ఆ ప్రకటనలో ఇట్లు కలదు:—

"మా బొంబరువిమానములు ఫైటరు విమానముల సహాయముతో ఆక్యాబు దగ్గర శత్రువు చేర్పిపెట్టుకొన్న సామగ్రిమీదను, మాయానదిమీదుగా శత్రువుపై సప్లయిలు కొనిపోవు బోట్లమీదను, టూంగూపట్టణముమీదను బాంబులు వేసెను. టూంగూలో చాలాబోట్ల మంటలు పైకిలేచినవి.

బూతిడాంగు ప్రదేశమున 50 శత్రుమోటారుశకటములు ధ్వంసమైనవి. ఒక్క మిత్రవిమానమైనను నష్టము కాలేదు."

నిన్న మీన్బూప్రోములపై అమెరికను విమానములు ఇంతవరకు ఎన్నడులేనంత భయంకరముగా బాంబులు వేసెను. సుమారు నూరుటన్నుల బాంబులు పడియుండును.

చీనాలో బ్రిటను అమెరికా దౌరతనాలవారి హక్కుల రద్దు

లండను, మే 20:—

చీనాలో బ్రిటిషువారి వశంలోవున్న ప్రాంతాలమీద హక్కును పూర్తిగా వదలుకుంటూ బ్రిటను దౌరతనంవారున్ను అమెరికా దౌరతనంవారి వశంలో వున్న ప్రాంతాల హక్కును వదులుకుంటూ అమెరికా దౌరతనం వారితో యిదివరకే వడంబడికలను చేసుకున్నారు. బ్రిటను చీనా వడంబడికను చీనాలో చుంకింగులోను అమెరికా చీనా వడంబడికను అమెరికాలో వాషింగ్టనులోను యీ వారాన స్థిరపరిచారు.

ఢిల్లీ సెక్రిటేరియటు తక్కువజీతగాండ్ర కోరిక

న్యూఢిల్లీ, మే 19:—

ఇండియాప్రభుత్వ సెక్రిటేరియటులో బంట్రోతులు, జమాదార్లు మున్నగు తక్కువజీతగాండ్రు ఒకవారజీతమే తమకు జీతాలు హెచ్చుధరల అలవెన్సులు ఎక్కువ యీయాలని కోరుతూ తీర్మానం గావించిరి.

బొంబయిలో అరెస్టులు

మైసూరు సెక్యూరిటీ ఖైదీల విడుదల

బొంబయి, మే 19:—

ఈ నెల 18 వ తేదీని బొంబాయిలో పోలీసువారు రెండు అచ్చాపీసులను సోదాచేశారు. 13 మందిని అరెస్టుచేశారు, కొన్ని కాగితాలను తీసుకొనిపోయారు.

సెక్యూరిటీ ఖైదీల విడుదల

బెంగుళూరు, మే 18:—

మైసూరు సంస్థానములో సెక్యూరిటీ ఖైదీలుగా చెరసాలలలో వుంచబడిన వారిలో కొందరిని యే షరతులున్నూ లేకుండా, మరి కొందరిని కొన్ని షరతులతోనే వదలివేయడానికి మైసూరు దొరతనమువారు నిశ్చయించారు. వకటి రెండు రోజులలో దీనిని గురించి ప్రభుత్వ ప్రకటన వెలువడుతుంది.

స్వాతంత్ర్యదినోత్సవం జరిపినందుకు శిక్ష

నదీనగరు తాలూకాలో శ్యాను గ్రామంలో స్వాతంత్ర్యదినమును జరిపినందుకు ముస్లిమికి బ్రాహ్మణబడియాలో మేజస్ట్రేటు చెరి ఆరు నెలలు కఠినశిక్ష వేశాడు.

ఇద్దరిమీద కేసు కొట్టివేశారు

చిట గాంగులో యిద్దరుకలసి 1-11-42 వ తేదీని వక కరపత్రమును ప్రకటించినందుకు పోలీసువారు వారిమీద కేసుచేశారు. ఆ కరపత్రంలో అక్రమమైన అంశాలేవీ లేవని చిటగాంగు డిప్యూటీ మేజస్ట్రేటు నిశ్చయించి యీ కేసును కొట్టివేశాడు, వారినిద్దరిని వదిలివేయవలెనని వుత్తరువుచేశాడు.

ఫార్వర్డు కాంట్రాక్టులపై ఆంక్ష

ప్రభుత్వోద్దేశముల వివరణ

న్యూఢిల్లీ, మే 19:—

ప్రత్తి ఫార్వర్డు కాంట్రాక్టులపై ఆంక్షలు విధించుచు నిన్న ప్రభుత్వమువారు ప్రకటించిన ఉత్తరువు ప్రత్తి వ్యాపారములో స్పెక్యులేషను లేకుండ చేయుటకు గైకొనబడిన చర్యలలో ఆఖరుది. ఎసెంబ్లీ బడ్జెటు సమావేశములో జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ప్రభుత్వ విధానమును ఆర్థిక సభ్యుడు వివరించియుండెను. బొంబాయి మార్కెటుసందలి స్పెక్యులేషను వ్యాపారలను, స్వలాభపరులను ఆయన దెవరించియుండెను. ఇట్టివారు ఆర్థికముగా ద్రోహము చేయువారనియు, ఇట్టివారి నడంచుటకు ప్రభుత్వమువారు సర్వశక్తుల నుపయోగింతరనియు ఆయన చెప్పియుండెను.

ఈ హెచ్చరికవల్ల కలుగు ఫలితములను ప్రభుత్వమువారు 12 రోజులు కనిపెట్టి, తరవాత తాము గైకొనదలచిన చర్యలను సూచించిరి. బట్ట, నూలు ఉత్పత్తి హెచ్చుటకును, బట్టనూలు సరసమయిన ధరలకు ప్రజలకు అందునట్లు చేయుటకును ఒక సమగ్రమైన స్కీము నకయారుచేయుట తమ యుద్దేశ్యమని ప్రభుత్వమువారు తెలిపిరి. ఇట్టిస్కీమును అమలు పరుచుటలో బట్టల మిల్లు యజమానులతో డాటు గైకొనుటగూడ తమ ఉద్దేశ్యమని వారు తెలిపిరి. ప్రత్తి టోకుమార్కెట్లపై ప్రత్యక్షముగా కంట్రోలు విధించుట ప్రభుత్వమువారి ఉద్దేశ్యము కాకుండెను. తరువాత మే 1 తేదీన ఫార్వర్డు కంట్రాక్టులను, ఆప్షనులను నిషేధించు ఉత్తరువు గావింపబడెను పైరుమీదనున్న ప్రత్తి జప్తులను మాత్రము ప్రభుత్వమువారు మినహాయించిరి. కాని తీవ్రతలో నిట్టి కంట్రాక్టులను రద్దుచేయుట కెట్టి పద్ధతుల నవలంబింపవలెనో ప్రభుత్వమువారు విచారించుచుండిరని తెలిపిరి. నిషేధమునుండి డెలివరీ కంట్రాక్టులను మినహాయింపవలెనని బొంబాయి వర్తకులు తలచియుండిరి. 15 రోజుల యనంతరము యిట్టి మినహాయింపు గావింపబడెను. ఇప్పుడు పైరు మీద నున్న ప్రత్తికి సంబంధించిన ఫార్వర్డు కంట్రాక్టుల నన్నిటిని పరిష్కరించుటకు నిర్ణయము గావింపబడినది.

ఈ చర్యలన్నిటివలనను ముడిప్రత్తి వ్యాపారమునకు స్థిరత్వము చేకూరునని యు, ఇంక చర్యలు అవసరమై యుండవనియు తలంపబడుచున్నది. కాని బట్టనూలు ధరలు ఆదుర్దాకు కారణమగుచున్నవి. అధికారులకు యింకను యేమియు తెలియకపోయినను, యిన్ని చర్యలు గైకొన్న మీదట బట్టలధర, నూలుధర కంట్రోలు చేయక తప్పదని తలపబడుచున్నది. బట్ట, నూలు గరిష్ఠ ధరలను నిర్ణయించుటకు చర్యగైకొనబడవచ్చును.

సూరతులో మిల్లుల సమ్మె

సూరతు, మే 19:—

హెచ్చుధరల అలవెన్సుకూర్చి పనివారికిని యజమానులకును సమాధానం కుదిరినందున గత వారంనుండి సూరతులో సమ్మె చేసిన 4 ఫాక్టరీల పనివారు నిన్న సమ్మెమాని పనిలో చేరిరి. ఇంకాకొన్ని ఫాక్టరీలు మాత్రం సమ్మె సాగుచున్నది దాదాపు 800 పనివారు పనిచేయకున్నారు.

(ఆ. ప్రె.)

కాంగ్రెసు నాయకులను వదలవలెను

ప్రభుత్వ పద్ధతి మారనందుకు కిసాను నాయకుని విచారం

అహమదాబాదు, మే 18:—

యీ వారాన సూరతు జిల్లాలో గోగ్రా (తువా)లో జరిగిన కిసాను పరిషత్తువారి సభికు అధ్యక్షత వహించిన యిందులాలు యాగ్నిక్ గారు ఈ క్రింది విధంగ ఉపన్యసించిరి.

దేశంలో యిప్పుడు యేర్పడ్డ అవస్థంభనమును వెంటనే తొలగించవలెను. దీనిని తొలగించేనిమిత్తము గాంధిమహాత్మునిన్నీ కాంగ్రెసునాయకుల నందరినిన్నీకూడా వెంటనే వదలవలెను. వర్ స్టాఫర్డు క్రిప్సుగారి సూచనలు సంతృప్తికరంగా వుండనందువల్లనే దేశంలో అన్నిరాజకీయపక్షాలలోను ప్రథమగణ్యమైన కాంగ్రెసుపక్షమువారు తాము డైరెక్టు యాక్షను పద్ధతిని అవలంబించడం వక్రమే మార్గమునిన్నీ గత్యంతరం లేదనిన్నీ నిశ్చయించడం వారికి తప్పనిసరిగా యేర్పడ్డది. దేశంలోవున్న దేశాభిమానులలో పెద్దవారినిపడినవారు బొంబాయిలో భారత కాంగ్రెసు సభవారుచేసిన తీర్మానానికి అపార్థ కల్పనచేసి రైలుమార్గాలు మొదలైనవాటిని నాశనంచేయడం మొదలైన దౌర్జన్య కృత్యాలను జరపడం ప్రారంభించారు భారత రైతుపక్షము వారికిట్టి దౌర్జన్య కృత్యాలతో యేవిధమైన సంబంధమున్న లేదు. దేశంలో యేర్పడ్డ అవస్థంభనమును తొలగించేనిమిత్తము యెట్టి షరతులున్న లేకుండా గాంధిమహాత్మునిన్నీ కాంగ్రెసు నాయకుల నందరినిన్నీ కూడా వెంటనే వదలివేయవలెను. అని భారతరైతు పక్షమువారు యిండియా-బ్రిటను దొరతనాలవారి కోరుతున్నారు.

దేశంలో రైతుల దుస్థితి

దేశమం దంతటా రైతులు దుర్భరమైన దుస్థితికి పాలవుతున్నారు. దేశంలోవున్న అన్ని పక్షాలవారి సంఖ్య కంటె రైతుపక్షంవారి సంఖ్య రేయిక్కిలి హెచ్చుగా వుంది. దేశభక్తులు రైతుపక్షంవారు మరేపక్షానికిన్నీ కూడా తీసిపోరు. దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యము కలగవలెను. దేశంలో జాతీయ ప్రభుత్వ యేర్పడవలెనని రైతులందరున్ను ముఖ్యంగా కోరుతున్నారు.

ప్రభుత్వపద్ధతి మారలేదు

యుద్ధం భారతదేశ సరిహద్దులవరకున్ను వ్యాపించినాకూడా భారతస్వాతంత్ర్యవిషయంలో దొరతనంవారిపద్ధతి లేశమైనా మారలేదు. దేశంలో ప్రజల విశ్వాసమును పూర్తిగా బడయగలిగిన నాయకులకు ప్రభుత్వాధికారమును వశపరచడానికి యిప్పుడుకూడా దొరతనంవారంగీకరించడం లేదు.

ఆహారపదార్థాలసమస్య

ప్రజలకు ముఖ్యంగా కావలసిన ఆహారపదార్థాల ధరలను తగ్గించుటకున్ను ఆ అన్నిరాష్ట్రాలలోను ప్రజల కందరికిన్నీ సరిగా లభించేలాగ చేయుటకున్ను యింకా దొరతనంవారు కొన్నియేర్పాటులను చేశారు. ఈ యేర్పాటులు అరకొరలుగానే వున్నాయిగాని సమగ్రమైనవిగా వుండలేదు ఆహారసమస్యలో క్రమంగా చాలా అధికమైన విషమస్థితి కలుగుచూవుండి గనుక దొరతనంవారత్యధికమైన శ్రద్ధతో బాగా ఆలోచించి తగిన యేర్పాటులను వెంటనే చేయవలెను.

ధనికులవట్ల అధికమైన అభిమానం

దొరతనంవారిప్పటికిన్నీ పాహుకారులు మొదలైనధనికులపట్లనే అధికమైన ఆశ్రితపక్షపాతమును చూపుచున్నారు గాని రైతులపట్ల సరియైన అభిమానమును చూపించడంలేదు. పాహుకారులు, గుమాస్తాములు, యీనాందారులు, తాలూకాదారులు మొదలైనవారు ఈ యుద్ధసమయంలోకూడా నిరుపేదలైన రైతులకు ధరింపవలసిన గాని కష్టాలను కలగజేస్తూనే వున్నారు. కొత్తగా చేయబడ్డ ఋణబాధనివారణ చట్టమును రైతాంగచట్టమును యీ రాష్ట్రములో అన్నిజిల్లాలలోనుకూడా పూర్తిగా అమలు జరిపియున్నట్లయితే రైతులందరున్ను సర్వవిధములా దొరతనంవారికి మనఃపూర్వకంగా సహాయంచేసే వుందురు. దొరతనంవారీలాగు చేయకపోవడంవల్ల రైతులు ఉదాసీనులుగా వున్నారు. ఇప్పుడు రైతులు అత్యధికమైన ఋణబాధవల్లను మితిమీరిన పన్నులవల్లను, శిస్తులవల్లను నలిగిపోతున్నారు. గనక వీరిని లేవనీయడానికి దొరతనంవారు వెంటనే న్యాయశాస్త్ర సంబంధంగాను పరిపాలన సంబంధంగాను ముఖ్యమైన యేర్పాటులన్నిటిని వెంటనే చేయవలెను.

కలెక్టరుల వుత్తరువులు

ఒకరైతు కుటుంబంలో నెంతమంది వున్నారు? ఎంతమందిని రైతు పోషించాలి అనే విషయమును ఆలోచించకుండా జిల్లా కలెక్టరులు రైతుల యిళ్లలో నిలవవుంచుకోవలసిన వరి వగైరా ధాన్యాల బస్తాల మొత్తములనుగురించి వుత్తరువులను పంపుతూ వున్నారు. ఈ మొత్తాలు వేరువేరు జిల్లాలలో వేరువేరు రీతులుగా వున్నాయి.

వచ్చేయేడు యుద్ధవిజయం

డా॥ బేన్సుగారి జోస్యం

వాషింగటన్, మే 20:—

జకోస్లోవాకియా అధ్యక్షులు డా॥ బేన్సుగారు, యూరోపు యుద్ధరంగములో వచ్చేయేడు సంయుక్త రాజ్యాలకు విజయవంతముగా ముగియునని జోస్యం చెప్పిరి. న్యూయార్కు నగరములో వుపన్యాసిస్తు బేన్సుగారిట్లు దెలిపిరి. జర్మనీ పతనము ఆకస్మికముగా జరుగును. కనుక సంయుక్త రాజ్యాలు శాంతిస్థాపనకు యిప్పటినుండి తయారుకావలెను. ఫ్రాంసు తిరిగి పూర్వపుష్టికి వచ్చును. ఫ్రాంసు బలవత్తరంగా లేనిది యూరోపులో శాంతి స్థిరం కానేరదు. జకోస్లావోకియా హోలండు, రష్యాలు మూడు సాల్వోనికు జాతులమధ్య నిజమగు సఖ్యతయుండు టవసరమని యీ యుద్ధం నిస్సందేహంగా రుజువుచేసింది. ఈమూడు రాజ్యాలు పూర్తిగ ఏకీభవిస్తే రక్తపిపాసియగు నిరంకుశ జర్మనీ అణగిపోగలదు."

ఫిలిప్సు మురల అధ్యక్షుని చూచును

వాషింగటను, మే 20:—

ఇండియానుండి వచ్చిన విలియం ఫిలిప్సుగారు వాషింగటనులో అధ్యక్షుడు రూజువెల్టుగారిని రెండవసారి చూతురు. ఆనగరము నందు రెండురోజు లుందురు.

తమ వద్ద నిలవవున్న బస్తాల మొత్తమును యెప్పటికప్పుడు ప్రతిరైతున్ను అధికారులకు తెలుపుతూ వుండాలి. ఈ వుత్తరువులు మిక్కిలి శోచనీయంగా వున్నాయి. రైతులు వెనుకటికంటె హెచ్చుగా పంటలను పండించడానికి యీ వుత్తరువులవల్ల వారికి ప్రోత్సాహం కలగడంలేదు, వారికి నిరుత్సాహమే చాలా అధికమవుతూవుంది. దొరతనంవారు ఈ వుత్తరువులను వెంటనే రద్దుచేయకపోతే పంటలను హెచ్చుగా పండించవలెనన్న దొరతనంవారి కోరిక నెరవేరదు అని యాగ్నిక్ గారన్నారు.

రైతులకు సలహా

తమ యిబ్బందులను తొలగించుకోవడానికి రైతులు ఉచితజ్ఞతతోను పట్టుదలతోను ఆందోళనమును చేస్తూనే వుండవలెను. ఇప్పుడున్న న్యాయశాస్త్ర నిబంధనలను రైతులందరున్ను సరిగా తెలుసుకొని అయికమత్యంతోను ధైర్యంతోను తమకు అన్యాయము చేసున్న భూస్వాములు పాహుకారులు మొదలయిన వారిని ప్రతిఘటిస్తూవుండవలెను. వ్యయమును తగ్గించవలెను. తమ బిడ్డలకు చదువు చెప్పించవలెను. తమ ఆర్థిక సాంఘికాభివృద్ధికోసం సహకారసంఘాలను యేర్పరచవలెను. వ్యవసాయపు పనులలో కొత్త పద్ధతులను అవలంబించవలెను అని యాగ్నిక్ గారు రైతులకు సలహా చెప్పారు.

మెన్సు గర్భధారణంవల్లగాని, లేక మేహకారణంవల్లగాని పీర్ణకాలంలుంచి, నలిచిపోయిన ఋతుస్రావాన్ని, 'రిరుప్రవ స్రావ' (గవర్డ్ మెంటు రిజస్టర్డు) ఒక్కరోజులో తిరిగి చేకూరుస్తుంది. రు 2/8, సంతోన నిరోధం—పర్యతి శాశ్వతం వుండలానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.
Kaviraj, R, CHAKRAVORTY, Ayurvedsastri (A. M.) Bhowanipur. Calcutta.
స్టాకిస్టులు:—అప్పా కో, నైనాలకారు, మద్రాసు.

ఉచితము

బంగారం ప్రియం కావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్కువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికను మీరేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు ఆసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే కాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడ

బందరులో రోడ్డు ట్రాఫికు కంట్రోలు

ప్రజల అవస్థలు

బందరు, మే 18:—

బందరునుండి ఒకప్రముఖుడు ఇట్లు వ్రాయుచున్నాడు:—

బందరులో నిటీఆస్ట్రక్రింద రోడ్డుట్రాఫికు కంట్రోలుచేయుట ప్రారంభించబడి పట్టణములో ఈవిషయంపై తీవ్రప్రచారం జరుపబడుచున్నది. డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటుగారైన శ్రీ యస్. కామేశ్వరరావు బహాదరుగారు బహిరంగసభచేసి రోడ్డు మధ్యను నడచుటవల్ల నష్టములను, రోడ్డు మార్జినులలో నడచుటవల్ల లాభములను దెల్పుచూ, మనుష్యులు రోడ్డుకు కుడివైపుననే నడువవలెనని హెచ్చరించిరి. ట్రాఫికు రూలు 44 ను ఉల్లంఘించినవారిపై కేసులు వచ్చేవారంనుండి పెట్టబడునని తెలియుచున్నది.

ఈ పట్టణములో చాలా సంవత్సరములు ప్రజలు రోడ్లకు ఎడమవైపుననే నడుచునటులు చేయబడిరి ట్రాఫికురూలు 44 ప్రకారం రోడ్డుమధ్యను నడువరాదనియు, రోడ్డు కిరువైపుల మార్జినులలో నడువవలెనని కుడివైపుననూ మాత్రమే నడువవలెననినిర్ణయింపబడినది. కాని బందరులోని రోడ్లు వాటి మార్జినులు యితర పట్టణములలోవలె నుండక, రోడ్డు మార్జినులు రాళ్లకుప్పలు, చెత్త చెదారములతో నిండియున్నాయి. రోడ్డు కిరుప్రక్కల కుప్పలుపోసిన కంకర, యర్రమన్ను, రబ్బిషు సామాన్యంగా ఆరుమాసములవరకు రోడ్డుమీదనే యుంటున్నది. అయినను అట్టి ఆటంకములు గల్గినట్టియు, రాబర్టుసన్ పేటలోని కౌంటన్ మెంటురోడ్డుకిరుప్రక్కలను పోలీసువారి ఆజ్ఞలకు బద్ధులై ప్రజలు రాళ్లగుట్టలపైననడుచుచుండినను మునిసిపాలిటీవారు రోడ్లు మార్జినులలోని ఆటంకములను తొలగించుటలేదు ట్రాఫికు రూల్సును ప్రజల క్షేమముకొరకు రెస్యులేటు చేయు పోలీసు అధికారులు, రోడ్లు మార్జినులలో ప్రజలు నడచుటకు ఆటంకములుగా రాళ్లకుప్పలు వగైరాలు నిలువయుంచుచున్నామునిసిపాలిటీపైచర్య ఎందుకు తీసుకొనరో? అటుల చేయజాలని పక్షమున అట్టి ఆటంకములు గల రోడ్డు మార్జినులలో నడచునటులు పోలీసు అధికారులు ప్రజలను ఒత్తిడి చేయుట మానరాదా?

ఉత్తర సర్కారుల ఫలప్రదర్శనము

పిఠాపురంలో జయప్రదంగ జరిగినది

పిఠాపురం, మే 17:—

పిఠాపురం సహకార ఫలోత్పత్తి సంఘం తరుపున శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణగారిచే ఆర్గనైజ్ చేయబడిన ఉత్తర సర్కారుల ఫలప్రదర్శనము 15, 17 లలో జయప్రదంగా జరిగింది. ప్రదర్శనములో 5 జిల్లాలనుండి సుమారు 100 మంది తాము పండించిన ఫలములను ప్రదర్శించిరి. ఉత్తమఫలప్రదర్శకులకు సుమారు 15 రజత పాత్రములను బహుమతిచేసిరి.

కె. సి. నాయక్ గారు జిల్లా వ్యవసాయ శాఖాధికారులు, జిల్లా సహకార సంఘాధికారులు ఫలోత్పత్తినిగురించి వ్యవసాయమునుగురించి ఉపన్యాసాలిచ్చిరి. ప్రదర్శనము జయప్రదముగా జరుగుటకు మద్రాసు ప్రభుత్వమువారు 500 రు. విరాళము నిచ్చిరి. (బ. వి.)

చిల్లరనాణెముల దాచినందుకు శిక్ష

బందరు, మే 18:—

పెదకళ్లేపల్లిలోని కలాలీ కులస్థుడు మూరాల పిచ్చయ్య అనువతను 397 రూపాయల చిల్లరను గోడలో సొరంగముచేసి దాచెనని యు డిఫెన్సురూలు 90 (2) క్రింద నేరము చేసెనని చల్లపల్లి పోలీసువారు తెచ్చిన కేసును బందరు సబుడివిజనల్ మేజస్ట్రేటుగారు విచారించి ముద్దాయి నేరము చేసెనని తీర్పుచెప్పుచూ 500 రూపాయలు జుల్మానా యివ్వవలెననియు, లేకున్న ఆరుమాసములు కఠినఖైదు అనుభవించవలెననియు, 397 రూపాయల చిల్లర నాణెములను సర్కారువారు జమకట్టుకొనవలెనని వుత్తర్వుల నిచ్చిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ వల్లూరు నరసింహారావు పంతులుగారు

రాయకుదురు, మే 18:—

పెదమామిడిపల్లి, కలపంపూడి యస్టేటు జమీందారులను శ్రీ వల్లూరి నరసింహారావు పంతులుగారు 17 వ తేదీ సోమవారంనాడు స్వాయంత్రము హఠాత్తుగా నుండెజబ్బువల్ల స్వర్గస్థులైనారు. వీరు అనేక సంవత్సరములు 1911 లగాయితు తాలూకాబోర్డు ప్రెసిడెంటుగాను, యితర హోదాలలోను పనిచేసిరి. వీరి వయస్సు 64 సం॥ వీరికి యిద్దరు కుమార్లు, 4 కుమార్తెలు కలరు. (స్వ. వి.)

తరకటూరుహత్యకేసు

ముద్దాయిలు నెపన్సుకు కమిటుచేయబడిరి

బందరు, మే 18:—

గత జనవరి 18 వ తేదీ రాత్రి బందరు తాలూకా తరకటూరుపాలెం గ్రామములో తలారి రామయ్యను చంపినారని పోలీసువారు (1) తలారి పోమయ్య, (2) తలారి భీమయ్య, (3) తలారి నాంచారమ్మ, (4) వాడపల్లి మాణిక్యం అనువారలపై తెచ్చిన కేసును బందరు స్టేషనరీ సబ్ మేజస్ట్రేటుగారైన శ్రీ వి. బాలకిసన్ సింగుగారు విచారించి మొదటి ముద్దాయిపై ఐ. పి. సి. 302 సెక్షన్ క్రిందను 2, 3, 4 ముద్దాయిలపై ఐ. పి. సి. 302, 34 సెక్షన్ క్రిందను నేరము రుజువుకాబడిందని అభిప్రాయమిచ్చుచూ, కృష్ణాజిల్లా సెషన్సు కోర్టులో విచారణకు కేసును పంపిరి. (స్వ. వి.)

కాన్‌స్టేబిలును చాకుతో పొడిచినందుకు

ముద్దాయికి 3 ఏండ్లు కఠినశిక్ష

కాకినాడ, మే 18:—

ఒక పోలీసు కాన్‌స్టేబిలును చాకుతో పొడిచినందుకుగాను డిఫెన్స ఆఫ్ ఇండియా రూల్సు క్రింద 2 ఏండ్లు కఠినశిక్షయు, ఇండియను పీనలకోడు 124 సెక్షను క్రింద 1 ఏడాది కఠినశిక్షయు (ఒక శిక్ష అనుభవించాక రెండోది అనుభవించాలి) విధించుచు నిన్నటి రోజున కాకినాడ సబుడివిజనలు మేజస్ట్రేటుగారు శ్రీ పి. ఎల్. సోమయాజులు (విద్యార్థి) గారిపై తేబడిన కేసులో తీర్పు చెప్పిరి. (స్వ. వి.)

గుంటూరులో ఇళ్లసోదాలు అరెస్టులు

గుంటూరు, మే 19:—

పోలీసువారు గుంటూరులో కొన్ని యిళ్లను సోదాచేశారు. లాలుపేటలో సంపత్కుమారాచారిగారి యింట్లో శనివారపు రామయ్యగారిని ఆయన అల్లుడు ప్రకాశరావుగారిని అరెస్టుచేశారు. కర్నూలునుంచి గుంటూరువచ్చిన తిరు వెంకటసుబ్బయ్యగారిని కోటేశ్వరరావుగారిని గుంటూరులో అగ్రహారంలో అరెస్టుచేశారు. పోలీసువారు దర్యాప్తుచేస్తున్నారు.

ప. గో. జిల్లా ప్రాథమికోపాధ్యాయులు

248 మందిని తగ్గించు సూచనలకు అసమ్మతి

భీమవరం, మే 17:—

ఈజిల్లాలోని (ప. గో.) రికగ్నైజు కాబడిన ప్రాథమికోపాధ్యాయుల వివిధ తాలూకాల యూనియనుల అధ్యక్షకార్యదర్శులు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడుగారి సమక్షమున సమావేశమై గరల్సుస్కూలులలో ప్రస్తుతము పనిచేయుచున్న 248 మంది మగ ఉపాధ్యాయులను తగ్గించి స్త్రీ ఉపాధ్యాయినులను సత్వరముగా ప్రవేశపెట్టవలెనని వచ్చిన నిమోను గురించి యోచించి కుటుంబభరణమే కష్టముగా నున్న యీ క్లిష్టపరిస్థితులలో 248 మంది పేద ఉపాధ్యాయులు నిరుద్యోగులుపాలగుటవలన సంభవించు యిబ్బందులనుగురించి అధ్యక్షులవారికి విన్నవించుకొనిరి.

ఈ సందర్భములో ఉద్యోగశాఖ వైద్యర్లు తదితర అధికారులవద్దకును గవర్నమెంటువారివద్దకును డిప్యుటేషన్ వెళ్లి చెప్పుకొనుటకు నిశ్చయించుకొనిరి. (స్వ. వి.)

గుంటూరు పురపాలక సంఘము - ఉద్యోగుల కరువుభత్యములు

గుంటూరు, మే 18:—

గుంటూరులో పురపాలకసంఘము ఆఫీసులో పనిచేయుచున్న సిబ్బందికి, రూ. 6/8- 'కరువు బత్తెము' యివ్వవలెనని పురపాలక సంఘపు కమిషనరు శ్రీయుత యస్. కృష్ణయ్యశెట్టిగారును, అధ్యక్షులైన తెల్లాకుల జాలయ్యగారును సూచించియున్నారు. రాబోవు సమావేశములో ఈ విషయము ఆమోదింపబడును. ప్రస్తుతము పైసిబ్బందికి రూ. 3/8- యిచ్చుచున్నారు. రూ. 6/8- పూర్తి యిచ్చినట్లయితే గుంటూరు పురపాలకసంఘము రూ. 60,000 సంవత్సరమునకు ఎక్కువఖర్చు పెట్టవలెను. (స్వ. వి.)

రాయలసీమ కరవునిధికి విరాళము

తెనాలి, మే 18:—

శ్రీ పాటిబండ్ల సూర్యనారాయణరావు గారిని శ్రీమతి రాజ్యలక్ష్మిదేవిగారికి, ప్రముఖుల సమక్షమున నిన్న వివాహము జరిగినపుడు వధూవరులు రాయలసీమ కరువు నివారణార్థ రు. 50 లు సమర్పించిరి. వధూవరుల పుష్పహారముల వేలం వేయగా సదరు నిధికి రు. 108 లు వసూలు గాబడెను. (స్వ. వి.)

స్వర్గీయ సర్ నీలరత్న సర్కారుగారు

డి. జి. దల్వీగారి ప్రశంస

బొంబాయి, మే 19:—

ఈ రామమోహనరాయి, రనెడిగార్లు ముదలైన రాజకీయనాయకుల తెగకు చేరినవారి రాజకీయాభిప్రాయమును స్వర్గీయ సర్ నీలరత్న సర్కారు సరిగా వల్లడించేవారు. సర్కారుగారు గొప్ప విద్వాంసుడు, విద్యాధికుడు, ఇండియాలో వైద్యవృత్తి నవలంబించిన వారిలో సర్కారుగారు మహోన్నత స్థానమును బడయగలిగారు. ప్రజలకు ఉపకరించే కార్యాలను చేయడంలో వీరికి మిక్కిలి గొప్ప ప్రజ్ఞవుంది. వీరు కలకత్తావిశ్వవిద్యాలయమునకు వైస్ చాన్సలరుగా వుండి యీ ప్రజ్ఞను పూర్తిగా వుపయోగపరిచారు. బెంగాలు సయన్సుకున్ను పరిశ్రమలకున్ను సంబంధించిన విద్యావిధానములో వీరు అధికమైన అభివృద్ధి కలుగజేశారు. స్త్రీల విద్యాభివృద్ధివిషయంలో వీరు సర్వశక్తులను వినియోగించారు. అని స్వర్గీయ సర్కారుగారిని ప్రశంసిస్తూ డి. జి. దాల్వీగారు వారి వక్రప్రకటన చేశారు.

25 యేళ్ళపాటు వీరు రాజకీయాలలో అధికమయిన కృషి చేశారు. పూర్వకాలంలో వీరు కాంగ్రెసులో ప్రధాననాయకుడుగా పనిచేశారు వీరిదేశభక్తి అసమానమైనది. వీరి రాజనీతిజ్ఞత పుచితజ్ఞతతో కూడియున్నందున వీరు కాంగ్రెసువారిని సరియైనదారిని నడిపించారు. సర్. సురేంద్రనాథబెనర్జీ భూపేంద్రనాథబాసూ గార్లతోకలసి వీరు బెంగాలులో స్వదేశీ ఉద్యమమును ప్రారంభించి దానిని జయప్రదంగా నడిపించారు. బెంగాలు విభజనమును రద్దు చేయించుటలో వీరు గట్టికృషిచేశారు

సూరతులో 1908 లో జరిగిన కాంగ్రెసు మహాసభలో నీలికలు కలిగాయి ఆటుతరువాత మళ్లీ కాంగ్రెసువారినందరిని యేకీభవింప జేయడములో వీరు మిక్కిలి ప్రసంసనీయంగా పనిచేశారు. తరువాత కాంగ్రెసు నిబంధనలను సిద్ధపరచడంలోకూడా సర్కారుగారు చాలా అధికంగా పనిచేశారు. 1920 లో మాంటీఫర్డు సంస్కరణలు అమలులోకి వచ్చాయి. అప్పటివరకున్ను సర్కారుగారు కాంగ్రెసులో ప్రధాన నాయకులుగానే వున్నారు.

మాంటేగుగారు బ్రిటనులో రాజకీయ రంగంనుంచి విరమించిన తరువాత పార్లమెంటులో కన్సర్వేటివు పార్టీకి బలం చాలా అధికమయింది. మాంటీ ఫర్డు సంస్కరణములు అసమగ్రములనీ సర్కారుగారు స్పష్టంగా చెప్పారు. బాల్డిసినుగారు మొదట్లోమంత్రి వర్గం యేర్పడ్డు అప్పటినుంచిన్నీ బ్రిటను దొరతనంవారు ఇండియా విషయంలో చాలా ప్రతికూలమైన పద్ధతినే అవలంబిస్తూ వచ్చారు. 1923-24 లో మడ్డిమను సంఘంవారి రెండుటి సర్కారుగారు సాక్ష్యమిచ్చినప్పుడు యీ విషయమును మిక్కిలి స్పష్టంగానే వెల్లడించారు సర్కారుగారు ఆత్మగౌరవమైన దేశాభిమానమును నిమ్కర్షవైన జాతీయాభిమానమును కలవారవడంవల్ల కొత్త మితవాదపక్షంలో వెనకటి నాయకులతో కలసి పనిచేయడానికి వీరంగీకరించలేక పోయారు. 1923 తరువాత కలకత్తాలో మితవాదిపక్షంవారి వార్షికసభలు నాలుగు జరిగాయి. ఈ నాలుగు సభలకున్నుకూడా సర్కారుగారు వెళ్లలేదు.

వీరు స్వతంత్రంగా అనగా యేపార్టీలోను సంబంధంలేకుండానే వుండి అన్నివిషయాలలోనుకూడా నిరంతరం పనిచేస్తూ వుండేవారు. బెంగాలులో ఆర్థిక సాంఘిక పారిశ్రామికాదులలో అధికమైన అభివృద్ధి కలిగించడానికి వీరు దీక్షపూనారు.

వైద్యకళాశాల అనేకవైద్యశాలలు మొదలైన అసంఖ్యాకములైన సంస్థలు బెంగాలులో వీరి గొప్పకృషివల్లనే యేర్పడ్డాయి వీరు యిటీవల కొన్నిసంవత్సరాలనుంచి పూర్తిగా రాజకీయరంగంనుంచి విరమించారు అని దల్వీగారు వ్రాశారు.

శ్రీ అయినంపూడి చక్రధరగారింటిలో సోదా

తెనాలి, మే 18:—

తెనాలి తాలూకా నేలపాటి గ్రామంలో నిన్నటిరోజున శ్రీ అయినంపూడి చక్రధరగారింటిని తెనాలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎ. రామచంద్రరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు పి. రామారావునాయుడుగార్లు తమ సిబ్బందితో వచ్చి సోదా గావించిరి. నిషేధవస్తువు లేమియు దొరకలేదు. (స్వ. వి.)

రెవ్యూలీ ఆఫీసర్ల సమావేశం

మదరాసు, మే 19:—

ఇండియాలో నాలుగు మండలాలనుండి రక్షణార్థుల ఆఫీసర్ల సమావేశం ఇండియా ప్రభుత్వ కార్యదర్శి జి. యస్. బాజ్పాయ్ గారి అధ్యక్షతను బొంబాయిలో గత 13, 14 తేదీలందు జరిగెను. బర్మా మలకూలకుండి వచ్చిన కొందరికులకు సంబంధించు పలుసమస్యలు చర్చింపబడెను. కొందరికులకు ద్రవ్యసహాయం యింకా సాంతంవాలనీ రెవ్యూలీ ఆఫీసర్లు ఎకగ్రీవంగా సిఫార్సు చేసిరి.

అట్టూ ఆక్రమణ

ఒక మెట్టుమాత్రమే

(మేజరు జార్జి ఫీల్డింగు ఎలియట్)

న్యూయార్కు, మే 17:—

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ మిలిటరీ వ్యాఖ్యాత మేజర్ జార్జి ఫీల్డింగ్ ఎలియట్‌గారు అట్టూ ఆక్రమణనుగూర్చి ఇట్లు వ్రాస్తున్నారు.

అమెరికన్ సేన అట్టూ ఆక్రమించుటం అవకాశాన్ని యుక్తంగా వినియోగించుకోవటమే. జపాను సేనలు భూమిపైన, సముద్రముపైనా చాలాభాగం విస్తరించియున్నవి శిక్షణపొందని సేన అధికదళాలకు చాలా అల్పమనుకోవచ్చు. అయితే విమానపోరాటంలో వాళ్లు లొంగ్గా కనిపిస్తారు వాళ్ల యుద్ధనౌకలు, వర్తకనౌకలు చాలా దెబ్బతిన్నాయి. మిత్రరాజ్యాలు జపాను వివిధ సైనిక బలాలను ఎంత చిక్కాకుపరచి, వర్తకనౌకలను ఎంతనష్టం కలిగిస్తే మనకు అంత లాభమాయెనో. ఈ సన్నాహాల్లో శత్రువును ఎంత నష్టంకలిగిస్తే మనకు ముందుకు అంతలాభం వాళ్ల ప్రాంగణంలో రెండుమూడు చోట్ల పోరుకు మనం ఉసికొల్పితే వాళ్లను కొట్టడం చాలా తేలిక అవుతుంది.

జనరల్ మెకార్థర్ అడ్మిరల్ హాల్సేలు నైరృతి పసిఫిక్‌లో సంభాషిస్తూ ఉన్నారంటూ ఉండగా అట్టూ ఆక్రమణ జరగటం జపానుకు రెండువైపుల ఘాతకు తగులుతుందని తేలుతోంది.

అట్టూను ఒక మెట్టుగా ఉపయోగించుకొనటానికే తప్ప అది అంత ప్రధానమైనది. కాదు. అది కొండ ప్రాంతం దాని చుట్టూ కాకాయానం ప్రమాదభరితం అయితే మన కంటె జపానువాళ్లు తక్కువ నష్టాలు పొందటం కోసం ఆ ప్రాంతాన్ని శోధించటానికి తొలుత ఆక్రమించారు. పరమశిరో, అట్టూలమధ్య సముద్రంపై ఆధిపత్యం ఎంతవరకు జపాను ఉంచుకోగలుగుతుందో అంతవరకు అట్టూప్రాంతాల ఉండేసేన రక్షణ ఆధారపడి ఉంటుంది. జపానువాళ్లకంటె అమెరికా విమానాలు సముద్రంలో ఉండే నౌకలకు రక్షణగానటానికి హెచ్చు అవకాశాలున్నవి. దీనికి నైరృతి పసిఫిక్‌లో అనుభవమే తార్కాణం. (కేబిల్ ద్వారా)

కార్మికుల అనారోగ్యపు భీమా

మద్రాసు, మే 19:—

ప్రొఫెసరు ఆచర్కరుగారు, ఇండియా ప్రభుత్వమువారి స్పెషలు ఉద్యోగి 19 వ తేదీన దక్షిణ ఇండియా వాణిజ్యసంఘము కార్మిక ఉపసంఘమువారిని సందర్శించి, కార్మికుల అనారోగ్యపు భీమా విధానము గూర్చి తెలిపిరి. ప్రత్తి, జనుము, ఇనుప్రీరింగు, లోహపు కర్మాగారములందు పనిచేయుచున్న కార్మికులకు మాత్రమే యీస్కీము ప్రభుత్వంవారు తలపెట్టిరి. కార్మికులు నెలలోగాక జీతంయిస్తే, ఫాక్టరీ యజమానులు కూడ అంత యిస్తే కలిపి అనారోగ్య ఫలసాయార్థిగనుంచి ప్రభుత్వంవారు జబ్బుగన్న కార్మికులకు పంచెదరు. ప్రభుత్వంవారేమీ చందా యివ్వరు. ఆరునెలల సర్వీసున్న కార్మికులే యిందుచేరాలి. వైద్యసహాయం అందరికి చేయబడును. కాని సభ్యులైన కార్మికులకు ధనసహాయం చేయబడును. కేంద్రప్రభుత్వంవారే నిధి నిర్వహింతురు. అని ఆచర్కరుగారు తెలిపిరి. వాణిజ్యసంఘ ప్రతినిధులు ప్రభుత్వంవారుకూడ నిధికి చందా యివ్వాలనియు, కార్మికసహాయం స్కీములు యిట్లా ఒకటొకటిగా అమలు జరుపరాదనియు, నిరుద్యోగం, ఇండ్లు, బాలుర విద్యాపింఛనుసహాయం స్కీములన్ని అమలు జరుపాలనియు కోరిరి. ముందుగ జబ్బుల కాటపట్టగు లేయాకు కాఫీకోటల పనివారికిస్కీము వర్తింపజేయాలనిరి. ఆంగ్ల వైద్యమేకాక దేశీయవైద్యంకూడ ప్రోత్సహించాలనిరి.

సరిహద్దు రాష్ట్రంలో మంత్రివర్గం

సావర్కరుగారి ప్రకటన

బొంబాయి, మే 21:—

సరిహద్దురాష్ట్రంలో మంత్రివర్గమును యేర్పరిచే యడల ఆ రాష్ట్రంలోని హిందువులున్ను సిక్కులున్ను ఆ మంత్రివర్గంలో చేరడమా మానడమా అనే విషయము ఆ రాష్ట్రంలోని హిందూ సిక్కు సంఘాల నాయకులే నిర్ణయించవలెను అని సావర్కరుగారు రేపాళ ప్రకటించారు.

తారాసింగుగారికి సావర్కరుగారి జవాబు

ఏరాష్ట్రంలోనైన ముస్లిములేనివారు మంత్రివర్గమును యేర్పరచి తీరుతారని ఆ రాష్ట్రంలోని హిందూ సిక్కు సంఘాలవారికి నిర్ధారణగా తెలిసినప్పుడు హిందువులున్ను సిక్కులున్ను కలసి మిశ్రమ మంత్రివర్గమును యేర్పరిస్తే హిందువుల కున్ను సిక్కుల కున్ను యెక్కువ లాభం కలుగుతుందని హిందూ సిక్కు సంఘాలు నిశ్చయించిన యడల యిటువంటి మిశ్రమ మంత్రివర్గాన్ని యేర్పరచడానికి వీరు గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. అని మాస్టరు తారాసింగుగారి ప్రశ్నకు వి. డి. సావర్కరుగారు జవాబు చెప్పారు.

మెనోర్రి సమస్త రుతుసంబంధ రోగములు, ఋతుప్రారంభ వారణంవల్ల నిలిచిపోయినా, 6 నెలలలోపలిది చేస్తుంది. నిరీదురు 2/8. పి. పి. 11 అ. ఇంగ్లీషులో వ్రాయుము. విదేశములకు పి. పి. పి. అంగీకరింపబడదు.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
ప్లాకిక్షులు:—అహ్మద్ అండ్ కో, యస్‌ప్లనేడ్, మద్రాసు. హారీ అండ్ సన్సు, 93 నైనాలబారు, మద్రాసు.

సంతాన నిరోధం 'దంపతి-సఖి' శాస్త్రవిధిరీతిగా రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు ప్రాణం, మజ్జరసవం—'చంబలి-రేసని' యంతకాలం నుండైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతు ప్రాణాన్ని 24 గంటలలో చేయగల్గుతుంది. రు. 2/12, చికిత్సమాడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన బలాస రక్షణ' కోల్పోయిన బలము, శుక్రవీర్యశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A.P.) Jalpaiguri.
Branch:—70, Cornwallis St., Calcutta.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTS MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

EARN MONEY

DO YOU WISH TO EARN good income independently? Then read Technical Encyclopedia of India. Brand new book useful for every man engaged in business or wishing to start his own business, best and cheapest encyclopedia and reference book published in India, filled to the brim with solid matter. Nearly 5000 tested Formulas disclosed. All the world trades, home industries, professions thoroughly discussed in details.

Brief contents:--Manufacturing 50 different cements, bleaching and dyeing, soap making, Electroplating, candles, glass making. 150 house-hold articles, Vinegar making, phenyle and other disinfectants, polishes and lubricants. Scented oils and toilet preparations. Inks, office appliances, toy making, 100 famous patent medicines, 200 pharmaceutical preparations. 60 laboratory receipes, imitation articles making, oil refining wealth from waste fruit canning and preserving. Agriculture and many other Industries, and paying professions, nearly 500 pages. Full satisfaction or money back. Price Rs. 5/- plus postage. M (2-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, LAHORE.



వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటాపురి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల వాల్యూబుల్ మీమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.



మీకు వర్తమానకాలములో సుఖముగా నుండవచ్చును. కాని భవిష్యత్తు మీకు తెలియదు; మీరు రానున్న అనిశ్చయమైన భావికాలముపై ఆధారపడి దాని దయాదాక్షిణ్యములకు గురి కాగూడదు.

ఇప్పటినుండియే మీ దిన సంపాదన నుంచి కొంత సొమ్ము భవిష్యత్తుకు గాను కూడబెట్టుకొనుట మంచిది.

మాతో సంప్రదింపుడు:—

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ,
లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:—ఎస్‌ప్లనేడ్, మదరాసు.

సంతానము తప్పక కలుగును
మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.
వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

'లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆంధ్రదేశ వార్తలు

భీమవరం

మే 17:— భీమవరం నేల్సన్‌పేట్ ఆఫీసరు శ్రీ ఆనంట రావు గోపాలంగారు బదిలీ కాబడినందున, వారిస్థానే శ్రీ పెద్దిశెట్టి చలపతిరాజుగారు నియమింపబడి బాధ్యతలు స్వీకరించారు. (స్వ. వి.)

తేలప్రోలు

మే 16. — ఈ గ్రామములోని శ్రీ వేమన గ్రంథాలయము 10 వ వార్షికోత్సవ సభ ఈ నెల 15వ తేదీ శ్రీవాడిల్ల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగినది. గ్రంథాలయ కార్యదర్శి ఆరుమల్ల రామసుబ్బారెడ్డిగారు కార్యదర్శి నివేదికను చదివిరి. తదుపరి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పాలూరి నాగభూషణంగారు సభను ప్రారంభించిరి. (స్వ. వి.)

బందరు

బందరు, మే 18 —

బందరు జర్నలిస్టుసంఘమువారి ఆత్మీయ సమావేశ సభ నిన్నటిరోజున శ్రీ ముద్దూరి శేషాచలంగారి అధ్యక్షతను జరిగెను. అపుడు బందరువాస్తవ్యులను, బందరు జర్నలిస్టు సంఘస్థాపకులు శ్రీ ముదునూరు వెంకటకృష్ణారావు యం. ఏ. బి. యల్. గారు (వీరభద్రయ్య పంతులుగారి కుమారులు) వారి 28 వ ఏటన రాజమహేంద్రవరములో మరణించినందుకు సభవారు తమ విచారమును తెల్పిరి. (స్వ. వి.)

బందరు

మే, 18. — బందరులో సరియైన సైకిళ్ళు తెల్పుటకు వాడుకలోవున్న ఫీరంగిప్రయోగించుటను ప్రభుత్వపు అర్డరులవల్ల మునిసిపాలిటీవారు ఆపుదలచేసి, దీనికి ప్రత్యామ్నాయముగా రాత్రి 9 గంటలకు ఎలక్ట్రికుదీపములను ఒకనిముషము ఆర్పుటకు మునిసిపల్ కౌన్సిలువారు తీర్మానించియుండిరి. కాని రాత్రిపూట యైనను సరియైన సైకిళ్ళు తెల్పుటకు ఎలక్ట్రిక్ దీపములను ఒక నిముషముకూడ ఆర్పరాదని ప్రభుత్వపు ఎలక్ట్రికల్ ఎక్జిక్యూటివు ఇంజనీరుగారు మునిసిపాలిటీకి ఆర్డరు జారీ చేయుటవల్ల సైకిళ్ళు తెల్పు నూతనపద్ధతిని కూడా మునిసిపాలిటీవారు మానిరి. (స్వ. వి.)

బహిష్టు తిరిగి ప్రారంభమౌతుంది. మెనోపాజ్ (రిజర్వుడ్) ఒక్కరోజులో బహిష్టును కర్మబద్ధము, ఎంతశాస్త్రీయం నిల్పినా ఫర్వాలేదు. కర్మబద్ధానికి నిశ్చయమైన మందు. హా. 2-8-0. కాబట్టి ఇంకేమీ తావుకోండి.
Dr. B K. BHADURY, Sirajganj. (Bengal) B. A. R.

FREE
EARN Rs. 775 PER MONTH
If you are earnest to earn upto Rs. 775/- per month, please secure the agency of our Real French Gold. Six tolas French Gold, one pair fancy bangles, one pair ear ring, two finger rings latest fashion are despatched as sample. FREE Complete catalogue of ornaments and Agency terms sent free. Write to-day. THE ALLIED TRADERS, P. B. 261, (A.Pt.) LAHORE. C (2-31

సౌత్ ఇండియా కో - ఆపరేటివ్
ఇన్‌స్యూరెన్సు సొసైటీ
లిమిటెడ్
పోస్టుబాక్సు 182, మద్రాసు.
పురోభివృద్ధి గాంచుచున్న ప్రముఖ భీమా సంస్థ.
భీమా చేసుకొనుటకు గాని ప్రతినిధ్యము వహించి పనిచేయుటకు గాని మీకు మంచి లాభదాయకమైన సొసైటీ.
మరియుటకు, వివరములకు వ్రాసి తెలిసికొనుడు.
వి. వెంకటాచలం,
ఎం. ఎ, బి. ఎల్., సెక్రెటరీ

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు ఆంధ్రకి తెలియటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక శాంపిలు సెట్టును యీతగ్గింపు తీసివేయక మునుపే వ్రాసి కొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మలు గల క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)
MINERVA GOLD CORPORATION. (A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

అమెరికా కాంగ్రెసులో చర్చిలు ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

అమెరికను వ్యాపారులను కొందరిని యుద్ధ ఖైదీలుగా పట్టుకొని జపాను వారు అతి దారుణంగా మరణించిన విధించి చంపివేశారు. ఇది కేవలము అనాగరిక యుద్ధ లక్షణం. జపానులోని యుద్ధ సాధనోత్పత్తి ఫ్యాక్టరీలమీద బాంబులు వేయగల్గుటకు తగిన విమానస్థావరములను మిత్రమండలి ఏర్పరచుకోవలెను.

యుద్ధతంత్ర ప్రతిబంధకములు

సైన్యములను విరివిగా సమకూర్చడం కష్టంకాదు. విమానాలను విరివిగా తయారు చేయడం కష్టంకాదు. జలాంతర్గాములను కల్పించుకొని అమ్యూనిషన్లను అనేక ప్రాంతాలకు సముద్రమీదుగా చేర్చడం చాలా దుర్ఘటమైన కార్యం. శత్రువుమీదకు రండెత్తి నిమిత్తమై మెట్టమీద సేనలను నడిపించేటప్పుడు పర్వతములలోను అరణ్యములలోను నడక సాగించడం కష్టం. కనుక శత్రువును ఎక్కడ ఎక్కువ వీలుగా ఎక్కువ ప్రయోజకరంగా వీలైనంత త్వరలో ఎడరించగలమో ఆలోచించవలెను. కాబట్టి ఏ యుద్ధరంగములలో సులభంగా బాధికరంగా దండయాత్ర సాగించ వీలగునో నిర్ణయించవలసి యున్నది.

స్టాలిన్‌తో సంభాషణలు జరుగును

ఇందుకొరకై బ్రిటిష్ ప్రభుత్వంయొక్క ఉత్తమసైనికాధికార వర్గపు సిబ్బందితో చక్రవర్తిగారి అనుమతితో నేను అమెరికా ప్రభుత్వంతో సంప్రతించుటకై వచ్చితిని త్వరలోనే మేము చియాంగ్ కై షేకు గారితోను, స్టాలిను గారితోను కలిసి సంప్రతించగలము. యెప్పుడు, ఎక్కడ, యెట్లా అనే విషయాలు మాత్రము నే నిప్పుడు చెప్పజాలను. నేను చెప్పగలిగినా చెప్పను. చైనా ప్రభుత్వంతోను రష్యా ప్రభుత్వంతోను సన్నిహిత సాహచర్యంతో నేను వ్యవహరిస్తూ ఉంటాను. బ్రిటిషు సామ్రాజ్యంలో చేరిన అన్ని రాజ్యాలతోను కలిసి సహకారంతో వ్యవహరిస్తాను.

ట్యునీసియా విజయం

టూబ్రూకులో 25 వేల మంది లొంగిపోయినారనే వార్తగల కాగితమును ఒకవాటి ఉదయం రూజువెల్టుగారు నా చేతికిచ్చిరి. అటువంటి రుజువు కష్టంలో నుండి మిత్రసేనలను తప్పించుట ఎట్లు అనే విషయమై ఆ నాడు అమెరికనులు ఆలోచించుచుండిరి. ఎల్ అలీమీన్ యుద్ధంలో అమెరికను టాంకులు చాలాబాగా పనిచేసెను. అందుకు అమెరికనులు ఉత్సాహభరితులైరి. ఆమాత్రం మనము ఎదిరించగల్గితే జయించగలమని రూజువెల్టుగారు అప్పుడన్నారు. జనరలు గిరానేనాటి ఆధిపత్యమున ఉన్న ఫ్రెంచినేనలు కూడా మనపక్షము నేచేరి పోరాడుచున్నవి. మధ్యధరాసముద్రంలో శత్రువుల నావలపై నిరంతరం విమానదాడులను మనవిమానాలు సాగించి చాలా శత్రునావలను ముంచివేసెను. ఇందువల్ల శత్రువుకు చాలా నష్టం కలుగజేసితిమి. ఇందువల్ల రష్యాపై శత్రువు తన ఉద్ధతిని చూపించకుండా నిరోధింప గల్గితిమి. ఉత్తరాఫ్రికాలో మనము పట్టుకొన్న అనేక విమానాశ్రయములు ఆయువుపట్టులవంటివి. అచటినుండి ఇటలీమీద తీవ్రవిమానదాడులను సాగించి గొప్ప ఘనకార్యములను సాధింపగలము.

హిట్లరు నిరసన వ్యర్థమైనది

వివిధపార్టీల వివాదములతోకూడిన ప్రజాస్వామ్య ప్రభుత్వరాజ్యాలు సమర్థంగా యుద్ధమును చేయజాలవని ఇదివరలో హిట్లరు నిరసించెను. కాని, నేడు సాధారణ సిపాయివంటి హిట్లరుయొక్క స్వతంత్ర ప్రజ్ఞావిశేషము ఎంతకు పనికిరాకుండా వ్యర్థమైపోయింది. ఏ మిత్రమండలి బలము స్టాలిన్‌గ్రాడులో జర్మను సేనాధిపతియగు ఫీల్డు మార్షలు పాలసును యుద్ధఖైదీగా బంధింపగల్గెనో ఆమిత్రమండలి బలమే నేడు ట్యునీసియాలో గొప్ప శత్రుసేనను బంధింపగల్గినది. 2½ లక్షల శత్రుసేన ఇక్కడ నాశనం చేయబడింది లేదా పట్టుకోబడింది ఈ యుద్ధంలో శత్రువుకు కలిగిన అపజయం వల్ల శత్రువుయొక్క ఆకాశం ఆత్మస్థైర్యం క్షీణించిది. మిత్రసేనలకు మంచి శిక్షణానుభవం కలిగింది. అమెరికను సేనలున్నూ బ్రిటిషు సేనలున్నూ ఎక్కువ సన్నిహిత సాహచర్యమునకు అలవాటు పడినవి.

ఆఫ్రికా విజయఫలితం

ఆఫ్రికాయుద్ధం అయిపోయింది. మన్సులోనికి ఆఫ్రికాలో రాజ్యాలేమీ లేకుండా పోయింది. అబిసీనియా చక్రవర్తి తిరిగి సింహాసనాసీనుడైనాడు. డాకరునుంచి అలెగ్జాండ్రియావరకున్నూ, కాసబ్లాంకా నుంచి కెయిరోవరకున్నూ మడగాస్కరు నుంచి మొరాకో వరకున్నూ యావత్తు భూభాగమున్నూ నేడు అమెరికను బ్రిటిషు ఫ్రెంచి అధికార ప్రాబల్యంక్రింద ఉంది. ఆఫ్రికా ఖండమందంతటను నాజీప్రాబల్యం లేకుండా నిర్మూలింపబడింది. ఆఫ్రికా యుద్ధంలో 21 లక్షల పోర్చుగులను, 24 లక్షల ఇటాలియన్లను కాపాడినిని, 8 వేల మహాచాలను శత్రువులు గోల్పోయిరి. 6 200 ఫిరంగులు వారికివమ్మైనవి.

ఈ ఆఫ్రికా యుద్ధంలో అమెరికను సేనయున్నూ, బ్రిటిషు సేనయున్నూ కలిసి మెలసి చాలా బాగా పనిచేశాయి. ఫ్రెంచి సేనలుకూడా కలిసి పనిచేశాయి. దక్షిణరంగంనుండి 800 మైళ్లు ఉత్తరంగా బిజర్టావరకు అమెరికను సేనలు ముందంజవేసి శత్రువును తరిమివేసెను. ఈ సేనుహోవరు సేనాని యిన్ని రాజ్యాలతాలూకు వేర్వేరు సేనలను చాలా సామర్థ్యంతో నడిపించారు. అంతకన్నా మంచి సమర్థుడైన యింకో సేనాని ఆపనికి నియమింపబడెడివాడు.

ప్రముందున్న కార్యభారం

ఇకముందు అయిరోపా ఖండంలోనే గాక పసిఫిక్కు సముద్రంలోను ఇండియాలోను యుద్ధతంత్రం చాలా నడిపించవలసి యున్నది. వీలైనంత త్వరలో ఇందుకు కావలసిన సన్నాహములను చేయుటవిషయమై ఆలోచించుటకు నేను సైనిక వ్యవహార ప్రవీణులైన సిబ్బందితో అమెరికాకు వచ్చితిని.

రష్యా యుద్ధం

మెట్టయుద్ధంలో శత్రువును నేటివరకు రష్యావారే అఖండంగా ఎదిరించుచున్నారు. జర్మనుల తాలూకు 190 డివిజనులసేనకున్నూ, జర్మనీయొక్క అనుచరరాజ్యాలు తమకు 28 డివిజనుల సేనకున్నూ రష్యావారే జవాబుచెప్పి ఎదురొడ్డుచున్నారు. రష్యాకు జర్మనీకి ఇరోక యుద్ధము ఉభయుల పరీక్షకై జరుగుచున్నది. జర్మనీకి రష్యా యీవరకే చాలా నష్టం కలుగజేసింది. ఇంతవరకూ రెండు సార్లు రష్యాతో హిట్లరు ఏకధాటిగా యుద్ధంచేసి ఏమీ సాధించలేకపోయినాడు. హిట్లరు జయించలేదు. (హర్షధ్వనులు) ఈ సమయంలో రష్యాకు శత్రుపీడనమునకు వీలైనంతవరకు మనము తగ్గించాలి. ఎట్లా, ఎప్పుడు అనేది ముందుగా జోస్యం చెప్పజాలము.

తప్పుతడుగువేస్తే ముప్పు కలుగును

వీలైనంతత్వరలో ఈ పదవకాశమున పురస్కరించుకొని మనము ఉపక్రమించాలి శత్రువింకను ప్రబలుడై యున్నాడు. వారిమీదకు దండెత్తడం కష్టమైనపని గానేవుంది. శత్రువు చేతిలో పెద్దగాజ్యములు ఉన్నవి చాలా వస్తుసంపద సమృద్ధిగా ఉంది మనము ఏదైనా తప్పు అడుగు వేస్తే శత్రువు మనలను మరింత చిక్కులపాలు చేయగలడు మనము చాలా అపాయాలను తప్పించుకొని గట్టెక్కితిమి. కాని యింకా ముందున్న కష్టాలు చాలా కలవు.

యుద్ధం పొడిగింప శత్రు ఉద్దేశం

యుద్ధం దీర్ఘకాలం సాగిస్తే అపారమైన యుద్ధ వ్యయమును భరించలేక ప్రజాస్వామ్య రాజ్యాలు సడిలి వేసారిపోగలవని జర్మనీ జపానులు ఆశిస్తున్నాయి. ఈ ఆశను నిరాశచెయ్యాలి కాబట్టి ఈ యుద్ధంలో విజయం సాధించేవరకు మనము ఇంకోవిషయం తలపెట్టకూడదు. తదేకదీక్షతో స్థిరసంకల్పంతో కనీవినీయెరుంగని ఓర్పుతో పట్టుదలతో మనము కృషి చెయ్యాలి. ఇట్టి ప్రజ్ఞావిశేషములవల్లనే మన ధర్మమును మనము నిరవేర్చి మానవకోటిని ప్రపంచాన్ని ఉద్ధరించగలము. (సభలో హర్షధ్వనులు)

రూజువెల్టు వరిచయవాక్యాలు

చర్చిలుగారు సభలోవుపన్యసించుటకు పూర్వము రూజువెల్టుగారు లేచి సభ్యులకు చర్చిలుగారిని పరిచయము చేయుచు ఇట్లు చెప్పిరి:—

ప్రస్తుతయుగంలో చర్చిలుగారు మహోత్కృష్ట పురుషులు. నేడు వారు యీ అమెరికను శాసనసభలో ఉపన్యసించడం, యీ నాడింగుటను నగరచరిత్రలో చిరస్మరణీయమైన గొప్ప విశేషం.

నైరృతి పసిఫిక్ యుద్ధం

లండను, మే 19:—

నైరృతి పసిఫిక్కు ప్రాంతమునుగురించి మిత్రమండలి ప్రకటనద్వారా ఈ క్రిందిసంగతులు తెలియుచున్నవి:—

"న్యూ బ్రిటాండులో కాపింగుద్ద జపానువారి బలవిమానమొకటి కూలెను.

న్యూ బ్రిటనులో రాబాలులోని పునకానావు విమానాశ్రయమునైన మిత్రవిమానదాడి ఫలితంగా మంటలు చెలరేగినవి. గాస్మటావిమానాశ్రయమునకు నష్టము కలిగెను. అడ్మిరాలిటీ దీవులోని లారెంగూ పట్టణముమీద మా బాంబరు విమాన మొకటి చిత్తజల్లుగా బాంబులు పడవేసెను.

న్యూగినీలో ఫిన్‌స్చ్‌హాపెనులో రేవుప్రదేశమును, లాయే విమానాశ్రయమును మా వైమానికుల ఆక్రమణకు పాత్రమైనవి.

శత్రు విమానదాడి

25 జపాను విమానములు వాపు విమానాశ్రయముపైన బాంబులువేసెను కాని ఎక్కువ నష్టము కలుగలేదు. ఎవ్వరికిని దెబ్బలుతగులలేదు."

టునీషియా దినోత్సవం

మదరాసుకార్యక్రమం

మదరాసు, మే 19:—

మదరాసు జాతీయ యుద్ధరంగంవారు తమ సంఘ వార్షికోత్సవము, ట్యునీసియా విజయోత్సవము శుక్రవారం మే 21 తేదీ జరుపుచున్నారు ఉదయం 10 గం ఐలండు గ్రౌండ్సులో సైనికుల, కార్మిక సంస్థల ప్రతినిధుల పరేడు గవర్నరుగారు మన్రో ప్లాటామీద నిలిచి సలాంచైకొందురు. 8 గం కుస్తీలు, ముష్టియుద్ధం, సంగీతము సెనేటు మందిరంవద్ద జరుగును. 6-15 గం సెనేటు మందిరమునందు బహిరంగసభలో గవర్నరు ఉపన్యసింతురు.

రోడ్లు బంద్

ఆనాడుదయం 9 గం నుండి 11 గం వరకు మాంటులోడునందు విలింగుడను వంతెననుండి, వాలాజబ్రిడ్జి వరకున్నూ, ముత్తుస్వామయ్యబ్రిడ్జినుండి బాంకు ప్రాట్టి సు రోడువరకున్నూ, మెరీనా వారుమెమోరియలునుండి రైలుగేటువరకున్నూ అన్ని బండ్ల రాకపోకలు నిలిపివేయబడును.

రేడియో కార్యక్రమం

21 వ తేదీ శుక్రవారము ట్యూనీసియా విజయోత్సవముసందర్భమున మదరాసు రేడియోయందు యీ దిగువ కార్యక్రమము వినిపించబడును.

211 మీటరు:— ఉదయము 7-30 గంటలకు విజయగీతాలు వాద్యము. సాయంకాలము 5 గంటలకు ఆఫ్రికా విజయమూర్చి బహువిధ వాద్య ప్రసంగము. 7-25 గంటలకు తమిళప్రసంగము. 7-45 గంటలకు గవర్నరుగారి ప్రసంగము. 8-30 గంటలకు బ్రిగేడియరు టి. డబ్ల్యూ. రీసుగారి ప్రసంగము. 8-45 గంటలకు కె. ఎస్. రామస్వామయ్యరు. 10 గంటలకు హమీషు ఎమ్. సింప్సనుగారు గ్రాసిన మదరాసు ట్యూనీసియా ఉత్సవము. సాయంకాలము 7 గంటలకు యస్. జి. ఆచార్యగారు ఆఫ్రికావిజయము (తెలుగు).

ట్యూనీసియా దినోత్సవానికి నెలవు

బెంగుళూరు, మే 18:—

ట్యూనీసియా దినోత్సవానికిగాను మే 21 వ తేదీన మైసూరుసంస్థానము దన్ని ఆఫీసులకు కోర్టులకు విద్యాసంస్థలకు సెలవని ప్రకటింపబడెను. అన్ని మతస్థానములలో ప్రత్యేక ప్రార్థనలు జరుపటానికి ఏర్పాట్లుచేయుమని జిల్లాల డిప్యూటీ కమిషనరు కోరబడియున్నారు. ఈ ట్యూనీసియా దినముపందర్భమున బెంగళూరులో సైనిక నైమానికప్రదర్శనాలు జరుగును.

రాకపోకలు

మదరాసు, మే 20:—

గవర్నరు సలహాదారుడు శ్రీ యస్. వి. రామమూర్తిగారు నిన్నరాత్రి ఉదకమండలమునకు, పరిశ్రమల డైరెక్టరు ఏ. ఖలీలిగారు దక్షిణసీమ మిలిటరీ అకౌంట్సు కంట్రోలరు శ్రీ టి. శివ్వాగారు బెంగుళూరుకు వెళ్లిరి.

సివిలు సప్లయిల కమిషనరు డబ్ల్యు. స్కాట్ బ్రౌనుగారు ఉదకమండలం నుండి నిన్న చెన్నపురికి వచ్చిరి.

ఇండియా ప్రభుత్వ టెలిగ్రాపు స్టోర్సు కంట్రోలరు జే. ఫిలిప్సుగారు కోయంబత్తూరు నుండి నిన్న చెన్నపురి వచ్చిరి.

రోడ్లలో ట్రాఫికు నిరోధం

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు: —

ఈ దిగువ రోడ్లందు ఆటోచోట్ల బండ్ల రాకపోకలకు నిరోధం కలిగెను:- పుత్తూరు—పెరియపాలెం— పాన్నేరిరోడు 30/6 మైలు రాయివద్ద; తిరుమజి-సత్యవీడురోడు 27/5, 37/4 మైలు రాయివద్ద, కాళహస్తి-వనంద పాల్యం రోడు 7/2 మైలు, పాలారు కాజవేపైని.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొ॥ ఛాన్సలరు

శ్రీ శ్రీ విక్రమదేవవర్మ జయపురం మహారాజుగారిని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలరుగ యింకో మూడుసంవత్సరములవరకు గవర్నరుగారు నియమించిరి.

సర్ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు తమ షష్టిపూర్తిసందర్భమున తండ్రిగారి పేరున మదరాసు సంస్కృత కళాశాలలో ప్రథములుగ ఉత్తీర్ణులైన విద్యార్థికి బంగారు పతకం యిచ్చుటకై రూ 2000 దానంచేసిరి.

గౌ॥ ఎం. చిదంబరం చెట్టిగారు ఎం. ఎల్. సి. గారు రోడ్సు స్టాండింగు కమిటీ సభ్యులుగను, మదరాసు కమ్యూనికేషన్సు బోర్డు సభ్యులుగను నియమింపబడిరి.

సర్ ముత్తయ్యచెట్టిగారు భారతీయ వాణిజ్య పారిశ్రామిక సంఘాధ్యక్షులుగ ఎన్నుకొనబడినందుకు కానిమరా హోటలులో 19 వ తేదీ సాయంకాలం పురప్రెస్టులు కొందరు వారికి విందుచేసిరి. సుమారు 500 మంది అతిథులు వచ్చిరి. భరతనాట్య ప్రదర్శనం జరిగెను.

సుంటూరువిల్లాలో పత్తెపల్లి పంచాయతీబోర్డు జూను 9 నుండి మరో ఆరునెలల వరకు వాయిదా వేయబడెను.

గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెసు పట్టాలు తొలగెను

6 గురు ప్రయాణికులకు కొద్దిగాయాలు

బొంబాయి, మే 19:—

జి. ఐ. పి రైల్వే ప్రచారణశాఖ ఉద్యోగి బొంబాయినుండి యిట్లు ప్రకటించుచున్నాడు.

నెంబరు 49 అప్ గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు మే 16 వ తేదీన ఉదయము 11-25 గంటలపుడు భరబ్వాడా స్టేషనుకు సమీపిస్తుండగా బండిముందు భాగమునందుండిన 8 పెట్టెలు పట్టాలతొలగి క్రిందపడెను. 6 గురు ప్రయాణికులకు మాత్రమే అతికొద్ది గాయాలు తగిలెను. వారుకూడా ఆసుపత్రిలో నుండవలసిన అవసరము లేకపోయెను. ఈ ప్రమాదానికి కారణమరయుటకుదర్యాప్తుజరుగుచున్నది. రైలుపట్టాలు ఎత్తివేయుట ప్రమాద కారణము కాదని నిర్ధారణగా చెప్పవచ్చును.

సముద్రంవాత పడినవారి రక్షణ

బ్రిటనులో పరిశోధనల ఫలితాలు

వెస్టుమిన్స్టరు, మే 18:—

సముద్రంలో పడిపోయిన వారి ప్రాణాలను కాపాడడానికి యీ సంవత్సరంలో కొత్త సాధనాలను కనిపెట్టారు. యెక్కువ ప్రకాశమును కలగజేసే సూచీ యంత్రాలను (కంపాసు) కనిపెట్టారు. సముద్రంలో కారు వుప్పగా వుండే నీళ్లను తియ్యని మంచినీళ్లనుగా మార్చే యంత్రాల్నికూడా కనిపెట్టారు. ప్రాణాన్ని కాపాడే వేస్టుకోటును తొడుగుకున్నవాడు నీళ్లలో మిక్కిలి స్పష్టంగా కనబడేలాను చేయడానికి తగిన ఫ్లేబ్రికురెయిను కాచరులో మార్పులను కనిపెట్టారు. దీనివల్ల మనుష్యులను కాపాడడానికి సౌకర్యం చాలా అధికమయింది. లైఫు బోట్లలో మనుష్యులు పడుకోడానికి వీలుగావుండడానికి సీట్లకాలతను హెచ్చించారు. లైఫుబోటు నిచ్చెనలను తయారు చేశారు.

ఈ విషయాల నన్నిటిని యీవారం పార్లమెంటు ప్రజలసభలో హారు ట్రాన్సపోర్టు మంత్రి నోయిలు చేకరుగారు సభ్యులకు తెలియజేశారు.

ఉత్కళప్రభుత్వం బియ్యం కొనుగోలు

కటకు, మే 19:—

ఇండియా దొరతనమువారిక్కడ స్వేచ్ఛా వ్యాపారంమీద నిరోధమును తొలగించినందున ఉత్కళంలో కటకంజిల్లాలో యిప్పుడు నిలువవున్న ధాన్యం బియ్యంబస్తాలన్నిటినికూడా కొనడానికి ఉత్కళ ప్రభుత్వమువారు నిశ్చయించారు. కటకంజిల్లా మేజస్ట్రీటు ఎల్. పి. సింగుగారిప్పటివరకు దొరతనంవారికోసం రెండులక్షల మణుగుల బియ్యమును కొన్నాడు. ఈనెల 26 వ తేదీనుంచి 6 నెలలవరకు కటకంజిల్లాలో ప్రజలందరికిన్నీ కూడా సప్లయిచేయడానికి 10 లక్షల మణుగుల బియ్యము కావాలి. ఈ మొత్తము నంతను కూడా దొరతనమువారు కొంటారు. మరి ఆయిదు లక్షల మణుగులను కూడా కొని దానిని నిలువవుంచుతారు. ఇప్పుడున్న ధర ప్రకారము యీ 15 లక్షల మణుగుల బియ్యమును కొనడానికి దొరతనమువారు 75 లక్షల రూపాయలను వ్యయపరచవలసి వుంటుంది, అని కటకంజిల్లా మేజస్ట్రీటు యీవారాళ మధ్యాహ్నము కటకంలో జరిగిన విలేఖరుల సభలో చెప్పాడు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 20:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

కొత్తరకం మెషీకొప్పు ఆఫీసురకం		
,, ,, ,,	96-8-0	97-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	180-0-0	
ఎక్సుపెల్లర్	187-0-0	188-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-0-9	
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి రకం	220-0-0	

చక్కెర

కాన్పూరు	43-7-6	43-11-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 20 — 1-0 గం

పవరను 1-కి (టోకు ధర)	64 8-0	
పవరను 1-కి (చిల్లర ధర)	64-12-0	
పెట్లా బంగారు (తులం)	81-8 0	
గోల్డు మూసా తులము 1-కి	88 8-0	
నీనువెండి తులము 100-కి (రాడి)	132 8-0	
వెండి తులం 1-కి	1-5 6	

క్షయవ్యాధికి రామబాణము
చికిత్సానంతరము
చికిత్సకుముందు
Devi Pandit. A.C. CUNNAPPA MUDALIAR & SONS
(T.B. SPECIALISTS) KILPAUK MADRAS



ఒక ప్రాచీన వైద్యము
ఈ విదముగనే మంచి సమాచారములు విస్తరించుచున్నవి
ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటర్ బడ్డలను బాగుగా రక్షించుచున్నది
WOODWARD'S GRIPE WATER
keeps baby well
I-WWIII-III TEL W. WOODWARD LTD. LONDON. ENGLAND.

మీ నరాలకు మంచి రకం సిగరెట్టు అవసరం-
అందుకని—యెప్పుడూ
పాసింగ్ షో
కాల్చండి
బంగారంవంటి రంగు,
బంగారంవంటి సుకు

పాసింగ్ షో సిగరెట్లు నాణ్యంలో వీలైనంత హెచ్చుపరిమాణంవరకు తీయబడినవి—అందుచేతనే వాటిపొగ మీ కంఠానికు గొల్పుతుంది. అవి మీ నరాలను నిశ్చలపర్చి, మీకు ముక్కువ ఉత్సాహంగా పనిచేయునట్లు పాయరుచేయు. ఇవ్వాళ్లే పాసింగ్ షో కొను మారండి.
2½ అణాలకు పది
PSC/77

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.